


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఐపీఎస్‌ల బదిలీలు
14 జిల్లాలకు కొత్త ఎస్పీలు
2

మరో మూడు కార్పొరేషన్లకు
33 మంది డైరెక్టర్ల నియామకం
5


# శాంతి భద్రతల్లో.. రాజీ లేదు



"శాంతిభద్రతల పరిరక్షణకే అత్యంత ప్రాధాన్యత. ఈ విషయంలో రాజీ లేదు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగావకాశాలు సాధ్యమవుతాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఆదినుంచీ నాది ఇదే విధానం."

4R ఇన్వెస్టిగేషన్‌లో సాంకేతికత సాయంతో ఉత్తమ ఫలితాలు సాధ్యం. పనితీరులో ఫోర్-ఆర్ (రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్) విధానాన్ని అనుసంధానించుకోండి.

"రాజకీయ ముసుగులో సాగించే నేరాలపై ఉక్కుపాదం పెట్టాలి. నేరాల తీరు మారింది. కొత్తతరహా నేరాలు... కొత్తతరహా నేరస్తులు వచ్చారు. పోలీసులు మరింత అప్‌డేట్ కావాలి. వైఎస్ వివేకానందరెడ్డి, సింగయ్య మరణాలు కేస్ స్టడీలుగా చూడండి."

- రాజకీయ ముసుగులోని నేరాలను ఉపేక్షించకండి
- వివేకా హత్య, సింగయ్య మృతి.. పోలీస్‌కు కేస్ స్టడీ
- ఇన్వెస్టిగేషన్‌లో సాంకేతికతతో ఉత్తమ ఫలితాలు
- రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్
- ఫోర్-ఆర్ విధానం అనుసంధానం చేసుకోండి
- ప్రజలతో ఫ్రెండ్లీగా... సైకోలకు సింహస్వప్నంలా..
- సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి
- జిల్లా ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2



## తెలుగు వైభవంగా ఎన్టీఆర్ స్మృతివనం




3

తెలుగువారి ఆత్మగౌరవం- ఆత్మవిశ్వాసం కలగలిపి తెలుగు వైభవంగా అమరావతిలో నిర్మించే ఎన్టీఆర్ స్మృతివనం ప్రాజెక్టును చేపట్టాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, భాష, సాహిత్యం, కళలు, ప్రాచీన చరిత్ర తదితర అంశాలకు పెద్దపీట వేస్తూ దీనిని చేపట్టాలన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు అంశాన్ని సమీక్షించిన సీఎం చంద్రబాబు... స్మృతివనంలో ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ విగ్రహ నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం.

## ప్రజా సంతృప్తే.. పాలన లక్ష్యం

- పౌరసేవలు, పథకాల అమలుపై జవాబుదారీతనం ఉండాలి
- 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పనితీరుసాగాలి
- 15, 16 తేదీల్లో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సుకు సన్నద్ధం
- సదస్సులో అంశాలపై మంత్రులు, కార్యదర్శులకు దిశానిర్దేశం
- నెక్స్ట్ జెన్ సంస్కరణలపై కమిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయం

ప్రభుత్వం అందిస్తున్న పౌరసేవలతోపాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో సంతృప్తే ముఖ్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగానే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని సీఎం ఆదేశించారు. 2029 నాటికి జీఎస్డీపీని రూ.29 లక్షల కోట్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. 2034కు తలసరి ఆదాయం రూ.10.55 లక్షలకు చేరేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందన్నారు.



3

## రాజధానిపై వైసీపీ దొంగాట

- అధికారంలో ఉంటే ఒకమాట.. లేకపోతే మరోమాట
- ప్రజలు అన్నీ గమనిస్తున్నారు
- మంత్రి నారాయణ ధ్వజం
- విజయవాడలో డయేరియాతో ఎవరూ చనిపోలేదని స్పష్టీకరణ



4

## అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాలు

- స్థానికసంస్థల ఎన్నికల కోసమే కొత్త నాటకం
- మంత్రి సవిత మండిపాటు

- వివరాలు 4 లో..

## నిన్న గొర్రెల కాపరి.. నేడు గవర్నమెంట్ టీచర్

- మెగా డీఎస్సీతో నెరవేరిన జీవితకాల కల
- టీచర్ ఉద్యోగం సాధించిన గుడ్డాల సూర్యనారాయణ
- మంత్రి లోకేష్ వల్లే సాధ్యమయిందన్న పల్లా
- అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించారని ప్రశంస

5



## వైద్య కళాశాలలపై... రాజకీయ దురుద్దేశాలతో దుష్ప్రచారం

- 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ విధానంలో 23 ఏళ్లు పడుతుంది
- చిత్తశుద్ధి లేనందునే జగన్ పునాదుల్లోనే వదిలేశారు
- త్వరగా పూర్తి చేసేందుకే పీపీపీ విధానం
- సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానం తెచ్చిన జగన్.. నేడు పీపీపీపై విమర్శలా
- పీపీపీకి, ప్రైవేటీకరణకు తేడా తెలియదా
- వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ ధ్వజం
- జగన్‌రెడ్డి అబద్ధాలను ఎండగడుతూ 6 పేజీల సుదీర్ఘ లేఖ
- ఇటీవలి ప్రెస్‌మీట్లో స్వీయ వైఫల్యాన్ని జగన్ అంగీకరించారని ఎత్తి చూపిన మంత్రి



6

## భోగాపురం ఎయిర్‌పోర్ట్.. వచ్చే జూన్‌కి సిద్ధం



- 86 శాతం పనులు పూర్తి
- శరవేగంగా కనెక్టింగ్ రోడ్ల పనులు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడి
- నిర్మాణపనులు పరిశీలన

- వివరాలు 4 లో..

చైతన్యరథం

# శాంతి భద్రతలే కీలకం

- రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేది అప్పుడే..
- రాజకీయ ముసుగులోని నేరాలను ఉపేక్షించొద్దు
- వివేకా హత్య, సింగయ్య మృతి.. పోలీస్‌కు కేస్ స్టడీ
- ఇన్వెస్టిగేషన్‌లో సాంకేతికతతో ఉత్తమ ఫలితాలు
- రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి
- ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులకు సింహస్వప్నంలా..
- సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి
- జిల్లా ఎస్పీలతో భేటీలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే అత్యంత ప్రాధాన్యతాంశమని.. ఈ విషయంలో రాజీపడేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానమని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం." అని సీఎం అన్నారు.

### ఫ్యాక్షన్‌ను అంతం చేశాం... రౌడీయిజాన్ని రూపుమాపాం

"అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశమిచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్‌వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెలనుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు ఉండేవాళ్లు. దీంతో చాలామంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో స్థైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్‌వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### కఠినంగా ఉన్నాను కాబట్టే నాపై అలిపిరిలో దాడి

"నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడికి పాల్పడ్డారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా క్లైమోర్ మైన్లుంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణమవుతాయి" అని చంద్రబాబు తన అనుభవాలను పంచుకున్నారు.

### రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయండి

"ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు. తరువాత హత్య అన్నారు. తరవాత నాపై నెట్టారు. సీబీఐ కావాలి అన్నారు. తర్వాత వద్దు అన్నారు. ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులుండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్తే చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్‌లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు న్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి" అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

### సాంకేతిక సాయం తీసుకోండి

"నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరూ మారాలి. టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీవీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను టెక్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగేదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి.

ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడిచేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్‌గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి. క్రిమినల్స్‌కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతామనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లనైనా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పుంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లూ చెప్పరు. ఇది కూటమి విధానం" అని సీఎం వివరించారు.

### రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానంపై దృష్టి

పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏదైనా తీవ్రమైన ఘటన జరిగిన వెంటనే కిందిస్థాయి సిబ్బందిపై వదిలేయకుండా వెంటనే రియాక్ట్ అవ్వండి. అవసరమైన మేరకు క్రైమ్ స్పాట్‌కు వెళ్లి.. సాక్ష్యాధారాల సేకరణ, దర్యాప్తులో అవసరమైన చర్యలు చేపట్టండి. మీడియాతోపాటు సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా లేక సమాచార లోపంతో జరిగే ప్రచారంపై వెంటనే రెస్పాండ్ అవ్వండి. ముఖ్యంగా ఫేక్ ప్రచారాలని తేలితే కఠిన చర్యలకు వెనుకాడకండి. వ్యక్తిగత సమస్యలతో ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారిపట్ల సానుభూతితో పాటు మానవీయకోణంలో రెస్పాండ్ అవ్వండి. అదే సమయంలో ప్రతీ కేసులో త్వరగా రిజల్ట్ వచ్చేలా దర్యాప్తును పూర్తి చేయండి. పైస్థాయి నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వరకూ రియాక్ట్ , రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానాలను అవలంబిస్తే మనది బెస్ట్ పోలీసింగ్ అవుతుంది' అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

### నిరసనల పేరుతో జరిగే కుట్రలను సహించొద్దు

"అనేక సమస్యలను దాటుకుని నేడు రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. సంక్షేమం, అభివృద్ధిని పట్టాలు ఎక్కించాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం. అయితే ఈ సమయంలో రాజకీయ ముసుగులో కొందరు అలజడులు చేయాలని చూస్తున్నారు. ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు. ప్రతిపక్షాలు పర్యటనలు చేసుకోవచ్చు. కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. నేను వాటికి వ్యతిరేకం కాదు. అయితే చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తామంటే అంగీకరించేది లేదు. ఈ విషయంలో జిల్లా అధికారులు కూడా స్పష్టంగా ఉండాలి.

నేడు దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2029లో ఎన్డీఏ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మోదీ 4వసారి ప్రధాని అవుతారు. 2047నాటికి దేశం ప్రపంచంలో నెంబర్ 1 అవుతుంది అనడంలో సందేహం లేదు. అయితే ఈ సమయంలో వచ్చే ప్రతి అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలి అనేదే నా తపన, ఆలోచన. దీనికి అవసరమైన సహకారం అధికార యంత్రాంగం అందించాలి. రాష్ట్రం బాగుంటే మనమంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశమిచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఐపీఎస్‌ల బదిలీలు

### 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12జిల్లాల్లో ప్రస్తుతఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు సీఎస్ కే విజయానంద్ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**కొత్తగా ఎస్పీలుగా నియమితులైనవారు**

| | |
|---|---|
| డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా | : రాహుల్ మీనా |
| బాపట్ల జిల్లా | : ఉమామహేశ్వర |
| శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | : అజితా వేజెండ్ల |
| తిరుపతి జిల్లా | : సుబ్బారాయుడు |
| అన్నమయ్య జిల్లా | : ధీరజ్ కునుగిలి |
| వైఎస్ఆర్ కడప జిల్లా | : నచికేత్ |
| నంద్యాల జిల్లా | : సునీల్ షెరాన్ |

**ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చినవారు**

| | |
|---|---|
| విజయనగరం జిల్లా | : ఏఆర్ దామోదర్ |
| కృష్ణా జిల్లా | : విద్యాసాగర్ నాయుడు |
| గుంటూరు జిల్లా | : వకుల్ జిందాల్ |
| పల్నాడు జిల్లా | : డి కృష్ణారావు |
| ప్రకాశం జిల్లా | : హర్షవర్ధన్ |
| చిత్తూరు జిల్లా | : తుషార్ డూడి |
| శ్రీ సత్యసాయి జిల్లా | : సతీష్ కుమార్ |



# ప్రజా సంతృప్తే.. పాలన లక్ష్యం

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వం అందిస్తున్న పౌరసేవలతోపాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో సంతృప్తే ముఖ్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగానే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని సీఎం ఆదేశించారు. ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్సుపై శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. పౌరసేవలు, సంక్షేమ పథకాలపై పబ్లిక్ పర్సెప్షన్‌ను విశ్లేషిస్తున్నామని సీఎం అన్నారు. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 10.5 శాతం వృద్ధిరేటుకు చేరుకున్నామన్నారు. 2029 నాటికి జీఎస్డీపీని రూ.29 లక్షల కోట్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. 2034కు తలసరి ఆదాయం రూ.10.55 లక్షలకు చేరేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జీఎస్డీపీలో వ్యవసాయం అనుబంధరంగాలే కీలకంగా ఉన్నాయన్నారు. ఈ లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, రాష్ట్రస్థాయిలో విభాగాధిపతులు పనిచేయాల్సి ఉందని సీఎం స్పష్టం చేశారు. గత ఏడాదినుంచి ఇప్పటి వరకూ 25 కేబినెట్ సమావేశాలు నిర్వహించామని.. ఐదేళ్లలో 125 కేబినెట్ సమావేశాలతోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా అదేసంఖ్యలో రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు నిర్వహణ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే ఏడాదిలో ప్రతీ త్రైమాసికానికి ఒకసారి చొప్పున ఐదేళ్లలో 25 జిల్లా కలెక్టర్ సమావేశాలూ నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 3 శాతం వృద్ధి తగ్గిన కారణంగా రాష్ట్రం సుమారుగా రూ.6 లక్షల కోట్ల సంపద కోల్పోయిందని జాగ్రత్త చెప్పారు.

- పౌరసేవలు, పథకాల అమలుపై జవాబుదారీతనం ఉండాలి
- 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పనితీరుసాగాలి
- 15, 16 తేదీల్లో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సుకు సన్నద్ధం
- ఐదేళ్లలో 125 కేబినెట్ సమావేశాలు..
- 25 కలెక్టర్ కాన్ఫరెన్సుల నిర్వహణే లక్ష్యం
- సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశం
- సదస్సులో అంశాలపై మంత్రులు, కార్యదర్శులకు దిశానిర్దేశం
- నెక్స్ జెన్ సంస్కరణలపై మంత్రులు, అధికారులతో కమిటీకి నిర్ణయం



### కలెక్టర్ల కాన్ఫరెన్సులో 8 అంశాలవారీగా చర్చ

ఈసారి జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సును విభిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పౌరసేవలు, పథకాల అమలుపై జిల్లాలవారీగా జవాబుదారీతనం ఉండేలా కాన్ఫరెన్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. సరైన వ్యక్తి, సరైనచోట ఉండాలన్న లక్ష్యంతోనే కలెక్టర్లు, ఎస్పీలను బదిలీ చేశామన్నారు. తాను 4వసారి ముఖ్యమంత్రి అయినా ప్రజాప్రయోజనాల కోసం నిరంతరం ఏదోక కొత్త అంశాన్ని నేర్చుకుంటూనే ఉంటానని సీఎం ప్రస్తావించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా మెరుగైన పాలన అందించే అంశంపై అధ్యయనం చేస్తూ ఉండాలని సూచించారు. రెండు రోజులపాటు జరిగే కలెక్టర్ల సదస్సులో మొదటి రోజున జీఎస్డీపీ అంశంపై ప్రజెంటేషన్‌లో భాగంగా సేవలు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల పురోగతిపై సమీక్షిస్తామని తెలిపారు. జిల్లాలు ఈ రంగాల్లో ఎక్కడ ఉన్నాయన్న దానిపై కలెక్టర్ల నుంచి వివరాలు తెలుసుకుంటామన్నారు. ఇక రెండో అంశంగా సంక్షేమం, సూపర్ సిక్స్, అన్న క్యాంటీన్లు, పీ-4 తదితర అంశాలను సమీక్షించనున్నట్టు తెలిపారు. మూడో అంశంగా లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించిన ప్రజెంటేషన్ ఉంటుందని తెలిపారు. నాలుగో అంశంగా స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, పంచాయితీరాజ్, మున్సిపల్ తదితర అంశాలపై జిల్లాలవారీగా పురోగతి తెలుసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక రెండోరోజున ఐదో అంశంగా మానవ వనరుల అభివృద్ధి, వైద్యారోగ్యం, విద్య, స్కిల్ డెవలప్మెంట్, ఆరో అంశంగా ఐటీ, క్వాంటం వ్యాలీ, ఆర్టీజిహెచ్, వాట్సాప్‌లో పౌరసేవలు, డేటా లేక్, ఏఐ తదితర అంశాలను చర్చిస్తామని వివరించారు. ఏడో కేటగిరీలో రెవెన్యూ విభాగంలో భూములు, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, ట్రాన్స్‌పోర్ట్‌లాంటి అంశాలపై జిల్లాలవారీగా వివరాలు తెలుసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రెండో రోజు 8వ అంశంగా రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తామని తెలిపారు. ప్రభుత్వ విభాగాలు అందించే పౌరసేవలపై ప్రజల్లో సంతృప్తస్థాయిపైనా చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ విజన్‌ను పటిష్టంగా అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు.

### నెక్స్ జెన్ సంస్కరణలపై కమిటీ

ఆర్టీజీఎస్ ద్వారా నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలుగువారిని వెనక్కు తీసుకువచ్చే ఆపరేషన్ విజయవంతమైందని సీఎం వ్యాఖ్యానించారు. మంత్రి నారా లోకేష్ సహా అధికారులు కృషి చేశారని, దీనిపై ప్రజల్లో ప్రభుత్వంపట్ల మంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. వివిధ సంక్షోభ సమయాల్లో సరిగ్గా స్పందిస్తేనే ప్రజల్లో విశ్వాసం, నమ్మకం పెరుగుతాయని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఉన్నతాధికారులనుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకూ పనితీరు మెరుగు పర్చేందుకు అవసరమైన శిక్షణా కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించాలని సీఎం సూచించారు. అమరావతిలోని సీఆర్డీఏ భవనంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

కేంద్రం ఇటీవల జీఎస్టీని రెండు స్లాబులకు కుదిస్తూ తెచ్చిన సంస్కరణ విజయవంతమైందని.. ఏపీలోనూ నాలా పన్ను రద్దుచేసి నెక్స్ జెన్ సంస్కరణను అమలు చేశామని సీఎం అన్నారు. దీనిపై మరింత అధ్యయనం చేసేందుకు మంత్రులు, అధికారులతో కమిటీ వేయాలని సీఎం సూచించారు. మరోవైపు చిన్న చిన్న కోర్టు వివాదాల కారణంగా ప్రభుత్వ సమయంతో పాటు ధనమూ వృధా అవుతోందని.. ఆర్బిట్రేషన్ ద్వారా కొన్ని అంశాలను పరిష్కరించుకునే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. సమావేశానికి మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.

## తెలుగు వైభవంగా ఎన్టీఆర్ స్మృతివనం

- తెలుగు సంస్కృతి, చరిత్ర, సాహిత్యం, కళలు ఉట్టిపడేలా ప్రాజెక్టు
- అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ వంతెనపై సీఎం సమీక్ష
- ఎన్టీఆర్ విగ్రహం నమూనాలను పరిశీలించిన చంద్రబాబు నాయుడు



అమరావతి(చైతన్య రథం): తెలుగువారి ఆత్మగౌరవం - ఆత్మవిశ్వాసం కలగలిపి తెలుగు వైభవంగా అమరావతిలో నిర్మించే ఎన్టీఆర్ స్మృతివనం ప్రాజెక్టునుచేపట్టాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, భాష, సాహిత్యం, కళలు, ప్రాచీన చరిత్ర తదితర అంశాలకు పెద్దపీట వేస్తూ దీనిని చేపట్టాలన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై సీఎం సమీక్షించారు. అమరావతిలోని నీరుకొండవద్ద చేపట్టనున్న ప్రాజెక్టు లోని అంశాలనుఅధికారులు సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రాచీన తెలుగు చరిత్రతో పాటు ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన అల్లూరి, పొట్టిశ్రీరాములులాంటి విశిష్ట వ్యక్తుల విగ్రహాలు, సంస్కృతీ సంప్రదాయాలు, భాష, లిపికి చెందిన వివరాలను కూడా తెలియచెప్పేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలుగు ప్రజల ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిని కూడా ప్రతిబింబించేలా ప్రాజెక్టు చేపట్టాలన్నారు. 182 మీటర్ల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహస్మృతివనం ప్రాజెక్టుకు అనుబంధంగా నీరుకొండ రిజర్వాయర్‌ను తీర్చిదిద్దాలన్నారు. ప్రత్యేకించి పర్యాటకులు పెద్దఎత్తున సందర్శించేందుకు అనువుగా ఆకర్షణల్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గుజరాత్‌లో నిర్మించిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టును కూడా పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై చేపట్టనున్న ఐకానిక్ వంతెన డిజైన్లను పరిశీలించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంతకముందు ఎన్టీఆర్ విగ్రహ నమూనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్..
# వచ్చే జూన్‌కి సిద్ధం

- 86 శాతం పనులు పూర్తి
- శరవేగంగా కనెక్టింగ్ రోడ్ల పనులు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడి
- నిర్మాణపనులు పరిశీలన



విజయనగరం (చైతన్యరథం): భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఇక్కడి నుంచి 2026 జూన్‌లో విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నప్పటికీ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. పనులను కేంద్రమంత్రిగా తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కింజరాపు తెలిపారు. ఇప్పటి వరకు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం 86 శాతం పూర్తయిందని చెప్పారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ల పనులు ఇప్పటికే పూర్తైనట్లు చెప్పారు. టెర్మినల్, ఏటీసీ, బిల్డింగ్స్, కనెక్టింగ్ రోడ్ల పనులు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. ఎయిర్ పోర్టుకు వచ్చేందుకు ఏడు ప్రధాన రహదారులను గుర్తించామని తెలిపారు. మార్చి, ఏప్రిల్లోగా ఈ రహదారి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ పెంచడంపై దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.



### అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీ

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ విషం కక్కుతోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వైసీపీ నేతలు పెట్టుబడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే.. వైసీపీ అడుగడుగునా అడ్డుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడల్ అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, కూటమి నేతలపై వైసీపీ రౌడీయిజం చేస్తోందని రామ్మోహన్ నాయకుడు ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రితో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ మంత్రి వర్యులు పతివాడ నారాయణ స్వామి నాయుడు, ఎమ్మెల్యే లోకం మాధవి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

## అమరావతిపై
## జగన్ రివర్స్ డ్రామాలు

- స్థానికసంస్థల ఎన్నికల కోసమే కొత్త నాటకం
- మంత్రి సవిత మండిపాటు



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాకు తెరతీశారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అమరావతిపై మరో జగన్నాటకానికి తెర తీశాడన్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకం జగన్‌దని దుయ్యబట్టారు. 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలికాడన్నారు. అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడన్నారు. అయిదేళ్లలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా, రాజధాని లేని రాష్ట్రానిగా ఏపీని భ్రష్టు పట్టించాడన్నారు. జగన్ సహా వైసీపీ నాయకులంతా అమరావతిని స్మశానమని, మునిగిపోయే ప్రాంతమని చులకన చేసి మాట్లాడారన్నారు. ఆంధ్రుల చిరకాల కలయిన అమరావతి కోసం భూములిచ్చిన రైతులను, మహిళలను పెయిడ్ ఆర్టిస్టులంటూ హేళన చేశారన్నారు. వారిని నిర్బంధాలకు గురిచేస్తూ, పోలీసులతో కొట్టించారన్నారు. జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. అయినా బుద్ధి తెచ్చుకోకుండా నిన్నగాక మొన్న తన నీలి మీడియాలో అమరావతి వేశ్యల నగరమంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా తప్పుడు మాటలు మాట్లాడించారన్నారు. ఇన్ని విధాలుగా అమరావతిపై విషం కక్కిన జగన్..ఇపుడు రాజధాని అమరావతికి అనుకూలమంటూ చెప్పడం మరో జగన్నాటకానికి తెర తీయడమేనన్నారు. ఇదంతా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకోడానికి జగన్ రెడ్డి ఆడుతున్న రివర్స్ డ్రామా అని మంత్రి సవిత మండిపడ్డారు. అందితే జుట్టు పట్టుకోవడం, కాకపోతే కాళ్లు పట్టుకోవడం జగన్‌కు అలవాటేనన్నారు. జగన్ ఎన్ని రివర్స్ డ్రామాలు ఆడినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, తమ కలల రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో మంత్రి సవిత స్పష్టం చేశారు.

---

## అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

- జగన్ మట్టిముంత ఇచ్చి రాగిచెంబు లాక్కునే రకం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో 13మంది లబ్ధిదారులకు రూ.22లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని మంత్రి పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పాటు పడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలుచేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి,దీపం,అన్నదాత సుఖీభవ,మెగా డీఎస్సీ ఇలా హామీలన్నీ ఏడాదిలోనే అమలుచేశాం. ఎన్నికల్లో చెప్పాం కాబట్టి ఎన్ని కష్టాలున్నా అన్ని హామీలు అమలు చేస్తాం. ఆటో డ్రైవర్లకి దసరా నాడు రూ.15వేల ఆర్థికసాయం అందిస్తాం. జగన్ మట్టి ముంత ఇచ్చి రాగి చెంబు లాక్కునే రకం, నాడు జగన్ ఆటో డ్రైవర్లకి ఏడాదికి రూ.10 వేలిచ్చి,జరిమానాల పేరుతో రూ.30వేలు లాక్కు న్నారు. సంక్షేమం పేరుతో జగన్ దోపిడీకి పాల్ప డ్డారు. చంద్రబాబు నాయుడు ఏం చేసినా ప్రజల శ్రేయస్సుకే..జగన్ ఏంచేసినా అందులో మోసం, దోపిడీ ఉంటుందని మంత్రి డా.స్వామి అన్నారు.

---

## రాజధానిపై వైసీపీ దొంగాట

- అధికారంలో ఉంటే ఒకమాట.. లేకపోతే మరోమాట
- ప్రజలు అన్నీ గమనిస్తున్నారు
- మంత్రి నారాయణ ధ్వజం
- విజయవాడలో డయేరియాతో ఎవరూ చనిపోలేదని స్పష్టీకరణ



విజయవాడ (చైతన్యరథం): రాజధానిపై మాటలు మార్చడం వైసీపీకి అలవాటుగా మారిందని పురపాలకశాఖ మంత్రి నారాయణ విమర్శించారు. మళ్లీ అధికారంలోకి రావాలనే దురుద్దేశంతోనే అమరావతిపై జగన్ కొత్త పల్లవి అందుకున్నారన్నారు. విజయవాడలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. సజ్జల ఆ పార్టీలో సీనియర్ నేత. ఆయన చెబితే వైసీపీ చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. రాజధానికి 30వేల ఎకరాలు కావాలని 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీలో స్వయంగా జగనే చెప్పారు. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. తరువాత అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ డ్రామాలతో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టివిటీ, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. అధికారంలో ఉన్నపుడు మూడు రాజధానులు అని.. ఓడిన తరువాత మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదు. ఇలా చేస్తే భవిష్యత్తులో ప్రజలు ఇప్పుడున్న 11 సీట్లు కూడా ఇవ్వరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు.

### డయేరియాతో ఎవరూ చనిపోలేదు

విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ..నీటిపరీక్షల నివేదికలు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని. చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజనా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

## మరో మూడు కార్పొరేషన్లకు
# డైరెక్టర్ల నియామకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మరో మూడు కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం డైరెక్టర్లను నియమించింది. మూడు కార్పొరేషన్లకు మొత్తం 33 మంది డైరెక్టర్లను నియమించారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి 16మంది,ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఇద్దరు,ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

| పేరు | అసెంబ్లీ నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|
| **1.ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్(ఏపీఐఐసీ)** | | |
| 1. భాస్కర్ రెడ్డి కొండ | రాయచోటి | టిడిపి |
| 2. సి. రామకృష్ణ | మడకశిర | టిడిపి |
| 3. చల్లా లక్ష్మీ ప్రసాద్ | అనంతపురం | టిడిపి |
| 4. చెన్నమల్ల చంద్రశేఖర్ | భీమవరం | జనసేన |
| 5. డోమ వెంకట రమణ | కర్నూలు | టిడిపి |
| 6. గొల్లపూడి పెద్ది రాజు | రంపచోడవరం | టిడిపి |
| 7. గోపాలరావు కడ్లి | పాలకొల్లు | టిడిపి |
| 8. జి. ప్రేమ్‌కుమార్ | కుప్పం | టిడిపి |
| 9. కంచర్ల మాధవి | ఆత్మకూరు | టిడిపి |
| 10. కనికళ్ల చిరంజీవి | మంగళగిరి | టిడిపి |
| 11. మండలి రాజేష్ | అవనిగడ్డ | జనసేన |
| 12. పాతూరి నారాయణస్వామి మహేష్ | మదనపల్లె | జనసేన |
| 13. ప్రసాద్ రెడ్డి | బద్వేల్ | టిడిపి |
| 14. సంతోష్ కుమార్ వంగూరు | పాణ్యం | టిడిపి |
| 15. సత్యనారాయణ మార్గాని | రాజమండ్రి రూరల్ | టిడిపి |
| 16. శ్రీనివాస్ ప్రసాదుల | గాజువాక | టిడిపి |
| **2. ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్** | | |
| 1. సి. మునిరత్నం | నగరి | టిడిపి |
| 2. జయప్ప | హిందూపురం | టిడిపి |
| **3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పోరేషన్** | | |
| 1. డా. వడ్ల శ్రీనివాసాచారి | ప్రొద్దుటూరు | టిడిపి |
| 2. గుమ్మిడిపూడి దశరథ ఆచారి | శ్రీకాళహస్తి | టిడిపి |
| 3. కె. రంగాచారి | అనంతపురం అర్బన్ | టిడిపి |
| 4. కర్రి అప్పలస్వామి | రాజమండ్రి రూరల్ | టిడిపి |
| 5. కర్రి శేషగిరిరావు | జగయ్యపేట | టిడిపి |
| 6. కోడూరి శేష బ్రహ్మచారి | పర్చూరు | టిడిపి |
| 7. మధుబాబు చిలకపాటి | కందుకూరు | టిడిపి |
| 8. మోడేపల్లి నాగు | ఏలూరు | బిజెపి |
| 9. నరసింహాచారి గోడి | విశాఖపట్నం సౌత్ | టిడిపి |
| 10. పి. రామకృష్ణాచారి | మదనపల్లె | టిడిపి |
| 11. పద్మావతి తిరువల్లూరు | గుంటూరు ఈస్ట్ | టిడిపి |
| 12. సాయి తలబత్తుల | పెద్దాపురం | టిడిపి |
| 13. తునికిపాటి శివ | జగయ్యపేట | జెఎస్పి |
| 14. వసంతవాడ ఫణీంద్ర కుమార్ | నిడదవోలు | జెఎస్పి |
| 15. వీరాచారి మోతటక | వినుకొండ | టిడిపి |

## తిరుపతి విమానాశ్రయంలో
# స్పీకర్ అయ్యన్నకి సాదరస్వాగతం

తిరుపతి (చైతన్యరథం): పార్లమెంటరీ, శాసన కమిటీల మహిళా సాధికారతపై మొదటి జాతీయ సదస్సు తిరుపతిలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం సాయంత్రం తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో గౌరవ స్పీకర్‌కు తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగ్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్



దివాకర్ రెడ్డి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సేదా వర్మ, తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, తదితరులు సాదర స్వాగతం పలికారు.

# నిన్న గొర్రెల కాపరి.. నేడు గురువు

- మెగా డీఎస్సీతో నెరవేరిన జీవితకాల కల
- టీచర్ ఉద్యోగం సాధించిన గుడ్డాల సూర్యనారాయణ
- మంత్రి లోకేష్ వల్లే సాధ్యమయిందన్న పల్లా
- అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించారని ప్రశంస




అమరావతి (చైతన్యరథ): ఆయన సాధారణ గొర్రెల కాపరి. టీచర్ కావాలనేది ఆయన కల. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయకపోవడంతో తన జీవితాశయం ఒక కలగానే మిగిలిపోతుందనే నిస్పృహలో కూరుకుపోయాడు. అయితే కూటమి ప్రభుత్వంలో ఆయన కల నేరవేరింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృఢ సంకల్పంతో మెగా డీఎస్సీని ప్రకటించి, పకడ్బందీగా అమలు చేయటంతో ఉత్తరాంధ్రలోని వెనుకబడిన జిల్లా శ్రీకాకుళంలోని చిన్న గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గుడ్డాల సూర్యనారాయణ తన జీవితకాలపు కలను సాకారం చేసుకున్నారు. మెగా డీఎస్సీలో ఉత్తీర్ణులై టీచర్ ఉద్యోగాన్ని సాధించారు. ఈ మెగా డీఎస్సీ ద్వారా మొత్తం 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయగా, ఆ అవకాశంలో తన కల నెరవేరినందుకు సూర్యనారాయణ ఆనందం వ్యక్తం చేశారు.

దీనిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పందించారు. మంత్రి లోకేష్ దూరదృష్టి, దక్షతతో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీతో సాధారణ గొర్రెల కాపరి కూడా నేడు టీచర్ ఉద్యోగం పొందగలిగారన్నారు.

# విద్యార్థినులకు తక్షణ వైద్యసేవలు

- ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విషజ్వరాలపై స్పందించిన మంత్రి ఆనం
- జిల్లా కలెక్టర్, అధికారులతో టెలికాన్ఫరెన్స్
- మంత్రి ఆదేశాలతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
- ఆత్మకూరుకు కదిలిన వైద్య బృందాలు

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విషజ్వరాల కలకలంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తక్షణమే స్పందించారు. విష జ్వరాల సమాచారం తెలియగానే అధికారులను అప్రమత్తం చేసి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆదేశించారు. ఆత్మకూరు గురుకుల పాఠశాల ఘటనపై నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అన్ని స్థాయిల అధికారులతో శనివారం మంత్రి అత్యవసరంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చారు.

మంత్రి ఆనం ఆదేశాలతో సమాయత్తమైన వైద్యారోగ్య, రెవెన్యూ, పోలీసు అధికారులు ఆత్మకూరు గురుకుల పాఠశాలకు తరలివెళ్లి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఏ ఒక్క విద్యార్థికి కూడా ఇబ్బంది కలగకుండా చూడాలని అధికార యంత్రాంగాన్ని మంత్రి ఆనం ఆదేశించారు. జ్వరాల బారిన పడిన విద్యార్థినులకు సమీపంలో ఉండే జిల్లా వైద్యశాలకు తరలించి తక్షణ వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం జ్వరాల బారినపడిన విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, స్వచ్ఛమైన తాగునీటిని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం హెచ్చరించారు.



# క్రీడాభివృద్ధికి దాతలు ముందుకురావాలి

- తిరుపతిలో ఇండోర్ బాక్సింగ్ హాలు హర్షణీయం
- రెండు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

తిరుపతి(చైతన్యరథం): క్రీడల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ3, పీ4 విధానం ద్వారా క్రీడా సదుపా యాల కల్పనకు కృషి చేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపునిచ్చారు. తిరుపతి శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు శాప్ చైర్మన్ చొరవతో పీ4 విధానం ద్వారా ఇండోర్ బాక్సింగ్ హాలు నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా రూ.15 లక్షలతో నిర్మించనున్న ఇండోర్ బాక్సింగ్ హాలు నిర్మాణానికి రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ జి.నర్సింహయాదవ్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నర్సింహ యాదవ్ మాట్లాడుతూ పీ4 విధానం ద్వారా బాక్సింగ్ హాల్ నిర్మాణానికి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు ముందుకురావడం హర్షణీయమని, వారిని ఆదర్శంగా తీసుకుని మరింతమంది దాతలు ముందుకురావాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు పిలుపు



మేరకు దాతలు ముందుకొచ్చి బాక్సింగ్ రింక్ ఏర్పాటుకు తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు. రెండు నెలల్లోనే బాక్సింగ్ రింక్ నిర్మాణాన్ని పూర్తి చేసి క్రీడాకారులందరికీ వినియోగంలోకి తీసుకొస్తామని అన్నారు. ఈ సందర్భంగా జేసీఐ సభ్యులను వారిరువురూ సత్కరించారు. ఈ కార్యక్ర మంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) కమిషన్ చైర్మన్ ఎన్.బి.హర్షవర్ధన్‌రెడ్డి, జేసీఐ జోన్ ప్రెసిడెంట్ టి.భరత్‌కుమార్, జేసీఐ తిరుపతి ప్రెసిడెంట్ శేషసాయి, జేసీఐ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ మెంబర్ జివిఎల్.మనోహర్, జేసీఐ తిరుపతి ఫౌండేషన్ చైర్మన్ ఎమ్.భాస్కర్‌నాయుడు, జేసీఐ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రమోద్‌కుమార్, రత్నశేఖర్, వి.దిలీప్‌కుమార్, శంకర్, సోమయ్య, డీఎస్‌డీవో శశిధర్ పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలపై... రాజకీయ దురుద్దేశాలతో దుష్ప్రచారం

- 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ విధానంలో 23 ఏళ్లు పడుతుంది
- చిత్తశుద్ధి లేనందునే జగన్ పునాదుల్లోనే వదిలేశారు
- త్వరగా పూర్తి చేసేందుకే పీపీపీ విధానం
- సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానం తెచ్చిన జగన్.. నేడు పీపీపీపై విమర్శలా
- పీపీపీకి, ప్రైవేటీకరణకు తేడా తెలియదా
- వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ ధ్వజం
- జగన్‌రెడ్డి అబద్ధాలను ఎండగడుతూ 6 పేజీల సుదీర్ఘ లేఖ
- ఇటీవలి ప్రెస్‌మీట్లో స్వీయ వైఫల్యాన్ని జగన్ అంగీకరించారని ఎత్తి చూపిన మంత్రి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వైద్య కళాశాలలపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. జగన్ అసంపూర్తిగా, పునాదుల్లో వదిలేసిన మెడికల్ కాలేజీల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకే కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పట్ల మొగ్గు చూపిందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు 17 వైద్య కళాశాలల నిర్మాణం పట్ల అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానాన్ని కొనసాగిస్తే వాటిని పూర్తి చేసి ప్రతిపాదించిన మేరకు ప్రతి కాలేజీలో 150 చొప్పున ప్రవేశాలు కల్పించడానికి 23 ఏళ్లు పడుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. పీపీపీ విధానానికి, ప్రైవేటీకరణకు తేడా తెలియకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పీపీపీ పద్ధతిలో కొన్ని కళాశాలల నిర్మాణంపై జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ మాజీ సీఎం జగన్‌కు మంత్రి సత్యకుమార్ శనివారం 6 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. ఆ లేఖలో మెడికల్ కాలేజీల పట్ల జగన్‌రెడ్డి చిత్తశుద్ధి రాహిత్యాన్ని, ద్వంద్వ ప్రమాణాలను, అసత్య ప్రచారాన్ని మంత్రి తీవ్రంగా దుయ్యబట్టారు. మాజీ సీఎం చెబుతున్న అసత్యాలను సోదాహరణంగా ఎండగట్టారు.

## 23 ఏళ్లు వేచి చూడాలా జగన్?

17 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణ వ్యయాన్ని రూ.8,480 కోట్లుగా ఆమోదించిన మాజీ సీఎం జగన్‌రెడ్డి 4 ఏళ్లలో రూ.1,450 కోట్లు మాత్రమే వ్యయం చేయగలిగారని, ఈ రీతిన 17 కాలేజీల నిర్మాణాలను పూర్తి చేసి అన్ని చోట్లా ప్రతిపాదించిన మేరకు 150 ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పించడానికి 23 ఏళ్లు పడుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో ప్రతిపాదిత పనుల్లో కేవలం రూ.2,101 కోట్లు విలువ చేసే పనులు మాత్రమే పూర్తి చేయగలిగారని, ఈ లెక్కన నిర్మాణాలను పూర్తి చేయడానికి కనీసం 16 ఏళ్లు పడుతుందని మంత్రి తెలిపారు.

మాజీ సీఎం ఆమోదించిన ప్రణాళిక మేరకు 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2023-24తో మొదలై 2025-26 నాటికి మొత్తం 2,550 ప్రవేశాలు కల్పించాల్సి ఉందని, కాని దీనికి జగన్ ఆదిలోనే విఘాతం కల్పించారని మంత్రి తెలిపారు. జగన్ నిర్వాకాలతో ఈ పథకం అట్టహాసాలతో కూడిన శంకుస్థాపనల కోసం తీసిన గుంతల్లోనే ఉండిపోయి పూర్తిగా విఫలమైందని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## జగన్ ద్వంద్వ ప్రమాణాలు

పీపీపీ విధానంపై జగన్‌రెడ్డి ఆరోపణల్లోని డొల్లతనాన్ని, ద్వంద్వ ప్రమాణాలను మంత్రి ఎండగడుతూ తన లేఖలో నిలదీశారు. ఈ నెల 8న జగన్‌రెడ్డి సొంత పత్రికలో వచ్చిన వార్తా కథనాన్ని మంత్రి ప్రస్తావిం చారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య విద్యను అందించడానికి, ఈదిశలో ఎటువంటి ఆర్థిక సమస్యలు ఎదురుకాకుండా చూసేందుకు నాటి ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది.. అంటూ వచ్చిన వార్తా కథనాన్ని మాజీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తన సొంత పత్రికలో వచ్చిన ఈ కథనాన్ని ఖండించగలరా అని నిలదీశారు. 17కాలేజీల నిర్మాణం ప్రభుత్వానికి తలకు మించిన భారమని భావించి రూ.12 లక్షలు, రూ.20 లక్షల వార్షిక ఫీజులతో సెల్ఫ్ ఫైనాన్సింగ్ పద్ధతిని ప్రవేశపెట్టిన జగన్ రెడ్డి నేడు పీపీపీ విధానంపై రాజకీయ దురుద్దేశాలతో కూడిన దుష్ప్రచారం చేయడం ఆయన ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోందని మంత్రి దుయ్యబట్టారు.

## జగన్ చేయలేని పని కూటమి ప్రభుత్వం చేయాలట!

అట్టహాసంగా 17 వైద్య కళాశాలల నిర్మాణాన్ని ప్రకటించి, అనంతరం దానికి భిన్నంగా నడుచుకున్న మాజీ సీఎం వైఖరిని మంత్రి సత్యకుమార్ సోదాహరణంగా వివరించారు. భారీ నిర్మాణ వ్యయ అంచనాలకు భిన్నంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్లలో ఏడాదికి కేవలం రూ.363 కోట్లు మాత్రమే వాస్తవంగా ఖర్చు చేసిందని వివరివచారు. ఈ వాస్తవాన్ని కాదనగలరా అని జగన్‌రెడ్డిని నిలదీశారు. ఈ నేపథ్యంలో...17 కాలేజీల్లో పూర్తి స్థాయి ప్రవేశాల కోసం ప్రస్తుత కూటమి ప్రభుత్వం దాదాపు రెండేళ్లలోనే రూ.6,379 కోట్లు ఖర్చు చేయాలనడం సబబా అని మంత్రి ప్రశ్నించారు. ఇది కేవలం ప్రభుత్వ ప్రయత్నాల పట్ల దుష్ప్రచారం కాదా అని మంత్రి నిలదీశారు.

## ఎన్‌ఎంసీ నిబంధనలు-కొత్త సవాళ్లు

2022 వరకు అమలులో ఉన్న జాతీయ వైద్య సంఘం(ఎన్‌ఎంసీ) నిబంధనలు, 2023లో సవరించిన నిబంధనల పర్యవసానాలను మంత్రి తన లేఖలో వివరించారు. 2022 వరకు అమలులో ఉన్న నిబంధనల మేరకు మౌలిక సదుపాయాలు కేవలం పాక్షికంగా ఉన్నప్పటికీ మొదటి దశలోని 5 కళాశాలలకు ఎన్‌ఎంసీ 150 చొప్పున ప్రవేశాలకు అనుమతించిందని మంత్రి తెలిపారు. అయితే....2023లో సవరించిన నిబంధనల మేరకు 2024-25 విద్యా సంవత్సరంలో పాడేరు కళాశాలలో 150 సీట్లు ప్రతిపాదించగా, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా కేవలం 50 సీట్లకు మాత్రమే ఎన్‌ఎంసీ అనుమతించిందని మంత్రి వివరించారు.

2024-25 విద్యాసంవత్సరంలో జరిగే ప్రవేశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత 2024 జూన్ వరకు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డికి లేదా అని మంత్రి సత్యకుమార్ నిలదీశారు. ఈ రీతిన పాడేరు కాలేజీలో 100 సీట్లు కోల్పోవడానికి జగన్ బాధ్యులు కాదా అని మంత్రి ప్రశ్నించారు. ఈ నెల 10న నిర్వహించిన పత్రికా సమావేశంలో మాజీ సీఎం జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి ఆయనకు గుర్తు చేశారు. పులివెందుల కాలేజీని అన్ని హంగులతో పూర్తిచేశామని చెప్పుకునే జగన్‌రెడ్డి, ఈ కాలేజీలో కూడా 50 సీట్లకు అనుమతిస్తే చాలు అన్న రీతిలో మాట్లాడి.. పులివెందుల కాలేజీలో కూడా 150 ప్రవేశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల ను కల్పించలేకపోయామని అంగీకరించారని మంత్రి ఎద్దేవా చేశారు. ఎన్‌ఎంసీ బృందం 2024 జూన్‌లో చేసిన తనిఖీలో రెండో దశలో నిర్మించాల్సిన 5 కాలేజీల్లో మౌలిక వసతుల లోపాలను వెల్లడించిందన్నారు. ఈ విధంగా మాజీ సీఎం చిత్తశుద్ధి రాహిత్యంతో రెండో దశలోని 5 కాలేజీల్లో 700 సీట్లు కోల్పోడానికి పూర్తి బాధ్యత జగన్‌దేనని మంత్రి తన లేఖలో స్పష్టం చేశారు.

పాడేరు కాలేజీలో ప్రవేశాలకు ఎన్‌ఎంసీ 50 సీట్లకు మాత్రమే అనుమతించడాన్ని ప్రమాణంగా తీసుకుంటే.. రెండు, మూడు దశల్లో 50 సీట్లు చొప్పున ప్రవేశాలకు అనుమతి పొందడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.942 కోట్ల మేరకు పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.363 కోట్లు వ్యయం మాత్రమే చేసిన జగన్ రెడ్డి.. ఈ విషయంలో కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు ఎలా చేస్తారని మంత్రి ప్రశ్నించారు.

రెండు, మూడు దశల్లో అభివృద్ధి చేయాల్సిన 12 కళాశాలల్లో 150 సీట్లు చొప్పున మొత్తం 1650 ప్రవేశాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం రెండేళ్లలోపులోనే రూ.6,000 కోట్ల మేరకు నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు, భారీగా బోధనా సిబ్బందిని నియమించాల్సి ఉంటుందని, ఇది సాధ్యమా అని జగన్‌రెడ్డిని మంత్రి సత్యకుమార్ నిలదీశారు.

కొత్త 17 వైద్య కళాశాలల నిర్మాణంలో కేంద్రం పూర్తిగా సహాయమందించినా, తన అలసత్వం కారణంగా ప్రతిపాదించిన మేరకు ప్రణాళికలకు అనుగుణంగా తగు సమయంలో ప్రవేశాలు కల్పించలేకపోవడానికి పూర్తిగా మాజీ సీఎం జగన్‌రెడ్డే బాధ్యులని మంత్రి స్పష్టం చేశారు. ఈ విధంగా పూర్తి వైఫల్యాలను మూటగట్టుకుని, తన ప్రణాళికను కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలేదని ఆరోపించడం అసంబద్ధమని మంత్రి తన లేఖలో స్పష్టం చేశారు.

## ఎందుకీ వివక్ష?

రూ.500 కోట్ల వ్యయ అంచనాతో పులివెందుల కాలేజీ నిర్మాణం చేపట్టి, అత్యధికంగా రూ.412 కోట్ల మేరకు పనులు పూర్తి చేసిన మాజీ సీఎం.. పులివెందుల కాలేజీతోపాటే పూర్తి చేయాల్సి ఉన్న మార్కాపురం, మదనపల్లి, ఆదోని కాలేజీల పట్ల వివక్ష చూపారని మంత్రి తెలిపారు. ఈ మూడు కాలేజీలపై మొత్తంగా రూ.126 కోట్ల మేరకు పనులు పూర్తి చేశారని, మొత్తం నిర్మాణ వ్యయం రూ.1425 కోట్లని మంత్రి వివరించారు.

## తేడా తెలీదా?

పలు కార్పొరేట్ సంస్థల్ని నడుపుతూ వేలాది కోట్ల మేర వ్యాపారంచేసే జగన్‌రెడ్డికి పీపీపీ, ప్రైవేటీకరణల మధ్య తేడా తెలియదా అని మంత్రి సత్యకుమార్ ప్రశ్నించారు. పీపీపీ పద్ధతిలో కీలక ప్రాజెక్టుల అమలుకు అవసరమైన నిధులు, నైపుణ్యాల కోసం ప్రైవేట్ భాగస్వామిని ఎంచుకుంటారని, అలా అమలయ్యే ప్రాజెక్టు నియంత్రణ పూర్తిగా ప్రభుత్వం చేతిలో ఉంటుందని మంత్రి స్పష్టంచేశారు.దీనికి భిన్నంగా... ప్రైవేటీకరణలో ప్రభుత్వ ప్రాజెక్టులు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు బదిలీ అవుతాయని, అనంతరం ఆ ఆస్తులపై ప్రభుత్వానికి ఏ విధమైన నియంత్రణ ఉండదని జగన్‌రెడ్డికి రాసిన లేఖలో మంత్రి వివరించారు.

## ఆ కల మర్చిపోండి?

మరలా అధికారంలోకొస్తే పీపీపీ కళాశాలలను రద్దు చేస్తానని జగన్ రెడ్డి హెచ్చరికలు చేయడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టనున్న పీపీపీ వైద్య కళాశాలల పథకం విజయవంతం కాకూడదన్న కుట్రతో జగన్ రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో 11 సీట్లకు పడిపోయిన జగన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఎన్నుకునే అవకాశమే లేదని, జగన్‌రెడ్డి మరలా అధికారంలోకి రారన్న ప్రజల ప్రబల విశ్వాసమే పీపీపీ ప్రక్రియకు కొండంత రక్ష అని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. మరోసారి అలాంటి విధ్వంసక పూరితమైన హెచ్చరిక చేసేముందు జగన్ రెడ్డి తన న్యాయవాదుల సలహా తీసుకుంటే మంచిదని మంత్రి హితవు పలికారు.

## ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించండి

పవిత్రమైన ప్రజాస్వామ్య మూల విలువలకు అనుగుణంగా నడుచుకుంటూ, ప్రజలకు సంబంధించిన విషయాలపై బాధ్యతాయుతమైన, విశ్వసనీయతతో కూడిన చర్చలకు తోడ్పడాలని జగన్‌రెడ్డికి మంత్రి సూచించారు. అబద్ధాలు, మరిన్ని అబద్ధాలు, నిరంతర అబద్ధాలు అనే బాటను వీడి సహేతుకంగా నడుచుకోవాలని సూచించారు. జగన్‌రెడ్డి, ఆయన అనుచరులు, అనుబంధ సంస్థలు అప్రజాస్వామిక ధోరణిని కొనసాగిస్తున్నాయని మంత్రి ఆక్షేపించారు. మాజీ సీఎం జగన్‌రెడ్డి నిర్వాకాలతో పూర్తిగా వెలుగు చూడలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న 17 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి, పూర్తి కార్యాచరణలోకి తెచ్చేందుకు మాత్రమే పీపీపీ విధానాన్ని కూటమి ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. విస్తృత ప్రయోజనాలతో కూడిన ఈ ప్రయత్నంపై దుష్ప్రచారం ఏమాత్రం తగదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

# కొనసాగుతున్న అల్పపీడనం

## నేడు పలు జిల్లాలకు వర్షసూచన

అమరావతి (చైతన్యరథం): పశ్చిమమధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శనివారం తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు. వీటిప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి 30-40 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంత



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడపిడుగులతో కూడిన తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

చైతన్యరథం

# అమరావతిపై నక్కజిత్తుల ప్రదర్శనలా?

- అప్పుడేమో భ్రమరావతి అన్నారు
- ఇప్పుడేమో అదే రాజధాని అంటున్నారు
- అందితే జుట్టు..అందకపోతే కాళ్లు
- మాట మారుస్తారు.. మడమ తిప్పుతారు
- వైసీపీ నేతల మాటలకు విశ్వసనీయత లేదు
- మోసానికి ప్రతిరూపం జగన్‌రెడ్డి, సజ్జల
- మూడు ప్రాంతాల ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఏకైక రాజధాని అమరావతి జగన్ చెప్పాలి
- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): అమరావతిపై అందితే జుట్టు, అంద కపోతే కాలు అన్న చందాన వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నా రని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానిపై తప్పుడు ప్రచారం చేసి ఇప్పు డేమో అమరావతే రాజధానిగా ఉంటుందనడం వారి నక్కజిత్తులకు నిదర్శనం..అప్పుడేమో అమరావతిని భ్రమరావతి అన్నారు.. ఇప్పు డు అమరావతే రాజధానిగా ఉంటుందని నక్క వినయాలు ప్రద ర్శిస్తున్నారు.. మోసానికి ప్రతిరూపం జగన్ అని దుయ్యబట్టారు. వైసీపీ నాయకుల మాటలకు విశ్వసనీయత లేదు.. మాట మారు స్తారు, మడమ తిప్పుతారు..నక్క జిత్తులను ప్రదర్శిస్తారని మండిప డ్డారు. ఇటీవల జరిగిన వేటు న్యూస్ కాంక్లేవ్‌లో వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరావతి రాజధాని మీద కొత్త భాష్యం చెప్పారు.. అసలు సజ్జల అర్హత ఏమిటి? గతంలో తాడేపల్లి గుమస్తాగా పేరుపొందాడు. ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అమరావతే రాజధానిగా ఉంటుందంటున్నా రు. 2019లో జగన్ మాట్లాడిన మాటలను మరోసారి సజ్జల చెప్పారు. 2019లో జగన్ అమరావతే రాజధానిగా ఉంచాలని ఆలోచించాడు..2029 ఎన్నికల తర్వాత అమరావతి నుంచే పరి పాలన సాగిస్తారని నాలుక మడతేశారు..వీటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. విధానపరమైన విధానాలు ప్రకటించే హక్కు సజ్జలకు లేదు..ఒకవేళ మాట్లాడాలంటే జగన్ మాట్లాడాలి. జగ న్, సజ్జల మోసానికి ప్రతిరూపమని వ్యాఖ్యానించారు.

**మరోసారి మోసానికి సిద్ధమయ్యారు**

సజ్జల ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యా రని ఆయన ప్రకటన ద్వారా తెలుస్తోంది. 2014-19 కాలంలో అసెంబ్లీలో రాజధాని నిర్ణయం జరుగుతున్నప్పుడు రాజధానికి సంబంధించి జగన్ మాట్లాడుతూ అసలే రాష్ట్రం చిన్నదైంది. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టదలచుకోలేదు. రాజధానిని గుంటూరు -విజయవాడ మధ్య ఎక్కడైనా పెట్టండి.. కనీసం 30 వేల ఎకరా లకు తగ్గకుండా చూడండి అని చెప్పారు. వైసీపీ సంపూర్ణంగా మద్దతిస్తోందని తెలిపారు. 2019 ఎన్నికలకు వెళుతున్నప్పుడు అమరావతి ప్రాంతంపై జగన్‌కు ప్రేమ ఉంది..ఇల్లు కట్టుకున్నారు. వైసీపీ పార్టీ ఆఫీస్ కూడా ఇక్కడే ఉంది. చంద్రబాబుకు ఈ ప్రాంత వాసులపై ప్రేమలేదు. అందుకే ఆయన ఈ ప్రాంతంలో ఇల్లు కూడా కట్టుకోలేదని టీడీపీ అధికారంలోకి వస్తే రాజధాని అమరా వతిలో లేకుండా వేరే చోటికి మార్చేస్తారని దుష్ప్రచారం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో జీఎన్ రావు, బోస్టన్ కమిటీ, ఇలా రకరకాల కమిటీలు వేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కొత్త ఆలోచనతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ఆలోచనతో మూడు రాజధానులంటూ కొత్త ఆలోచనను తెరపైకి తీసుకొచ్చారు. ప్రస్తుతమేమో రాజధాని అమరావతే అంటున్నారు. ప్రజలు ఈ మాటల్లోని గూఢార్థాన్ని అర్థం చేసుకోవాలి. సజ్జల ఓ జిత్తులమారి నక్క అని ప్రజలు గ్రహించాలి. కొత్తగా బిల్డింగులు కట్టాల్సిన పనిలేదు,పరిపాలనకు ఉన్న బిల్డింగులు సరిపోతాయం టున్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూడ కుండానే రాజధానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని మాట్లాడారు. ఆతర్వాత మీరేమైనా కట్టారా? ఒక్క ఇటుకైనా పెట్టారా? రాజధానికి సరిపోతాయన్నప్పుడు చంద్రబాబు సెక్రటేరియేట్



కట్టారు. రుషి కొండకు గుండు కొట్టి కొన్ని వందల కోట్లు ఖర్చుచేశారని మండిపడ్డారు.

**ఏ మొఖం పెట్టుకుని మళ్లీ అమరావతి అంటున్నారు**

ఉన్న బిల్డింగులు సరిపోతాయన్న అసత్య ప్రచారాలు చేస్తున్నా రు. మొన్నటివరకు రాజధాని మునిగిపోతుందన్నారు. ఇప్పుడు అమరావతి రాజధానిగా ఉంటుందంటున్నారు. ఇలా మీరు అనేక దుష్ప్రచారాలు చేశారు. అమరావతి రాజధాని నిర్మాణాలకు సరైన ప్రాంతం కాదని బొత్స సత్యనారాయణ గతంలో దొంగ సర్టిఫికెట్లు కూడా సృష్టించడం జరిగింది. ఒక నాయకుడేమో అమరావతి స్మశానమని, తమ్మినేని సీతారామయ్య అమరావతి ప్రాంతం ఎడారి అన్నారు. భజన కొట్టే వేశ్యల రాజధాని అని ఇంకొక నాయకుడు మాట్లాడారు. 2014-19లో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని కూడా మాట్లాడారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ 5 ఏళ్లలో ఈ విషయాలను నిరూపించలేకపోయారు. జగన్‌కు ఈ ప్రాంతంపై ద్వేషం ఉంది., పగ ఉంది. కోపం ఉంది. అందుకే మూడు ముక్క ల ఆట ఆడారు. మూడు రాజధానులు చేస్తామన్న మీరు ఇప్పుడు మాట మార్చారెందుకు? అని ప్రశ్నించారు. జగన్ అమరావతి అందరికి అనువైన ప్రాంతమని ఒప్పుకోలేదా? మీ మాటలు నమ్మేదెలా? మీ మాటల్లో విశ్వసనీయత ఏది? మాట తప్పం, మడమ తిప్పం అని చెప్పి మాట తప్పారు.. మడమ తిప్పారు. ఎన్నిక లకు ముందు సంపూర్ణ మద్యపాననిషేధం విధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ మద్యం కుంభ కోణాలకు పాల్పడింది.కుంభకోణానికి పాల్పడిన వారు రాష్ట్రమంతా ఉన్నారని రుజువవుతోంది. గతంలో జగన్ సీపీఎస్ రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చి మాట మార్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి సజ్జల మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

**మూడు ప్రాంతాల ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి**

జగన్ జనం ముందుకు వచ్చి అమరావతిపై మాట్లాడాలి. మూడు ప్రాంతాల్లో బహిరంగ సభలు పెట్టి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. 2014లో అమరావతిపై పూర్తి మద్దతు ఇచ్చి అధికా రంలోకి వచ్చిన మూడు నెలలోనే మాటమార్చారు. అమరావతి పై అంత ప్రేమ ఉంటే 2019-24 మధ్య ఒక్క బిల్డింగ్ కూడా కట్టలేదే? రిషికొండకు గుండు కొట్టి.. వందల కోట్లుప్యాలెస్‌కు తగలేశారు.నాడు అమరావతి భవనాలు కట్టడానికి పనికి రాదని, రాజధాని నీటితో మునిగిపోతుందని విష ప్రచారంచేసి నేడు అమరావతే రాజధాని ఉంటుందని అంటున్నారు. గతంలో మీ పార్టీ నాయకులు అమరావతి రైతులను తీవ్రంగా అవమా నించారు. అడుగడుగునా చిత్రహింసలు పెట్టారు. వారిపై దాడులు చేయించారు. నాడు అమరావతి వేశ్యల రాజధాని అని వ్యాఖ్యలు చేసిన మీ పార్టీ నాయకులు ఇప్పుడు అమరావతికి అను కూలమంటే ప్రజలు నమ్ముతారా? అమరావతిలో ఇన్ సైడ్ ట్రేడింగ్ జరిగిందని ఎందుకని ప్రచారం చేయలేదా? జగన్ మూడు ప్రాంతాల్లో బహిరంగ సభ పెట్టి.. అమరావతి ఏకైక రాజధాని అని చెప్పాలి. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. గుంటూరు - విజయవాడ మధ్య రాజధాని ఉంటే సరిపోతుందంటున్నారు. మేము చేస్తుంది అదే..ఎన్నికల్లో గెలుపు కోసమే ఇవాళ అమరా వతి రాజధాని డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆటోడ్రైవర్లకు సాయంపై వక్రభాష్యాలా?

- వైసీపీ పాలనలో జే ట్యాక్స్‌తో దోపిడీ
- పెట్రోలు, డీజిల్ పెంచి దెబ్బకొట్టారు
- యజమానుల ఆదాయానికీ గండికొట్టారు
- ఇప్పుడు సాయం చేస్తుంటే అక్కసా?
- కార్మికుల కండల్లో నుంచి పుట్టింది టీడీపీ
- నాడు ఎన్టీఆర్ నినాదం ముమ్మాటికీ నిజం
- ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

మంగళగిరి(చైతన్యరథం):ఆటోడ్రైవర్లకు సాయంపై వైసీపీ వక్రభాష్యాలు చెబుతోందని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులు, యజమానుల అవసరాలను తీరుస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరు స్తోందని స్పష్టం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోడ్రైవర్ల జీవన ప్రమాణాలు పెంచడానికి దసరా నాడు రూ.15 వేలు ఇస్తామని సాయం ప్రకటిస్తే దీన్ని చూసి ఓర్వలేని జగన్ బెది రింపు ధోరణికి దిగారు..ఇంకో ఆరు నెలల్లో వారి నోళ్లు శాశ్వతం గా మూతపడనున్నాయి. అసంఘటిత కార్మికుల కష్టాలను గుర్తించి వారికి ఏ విధంగా సహాయం చేస్తే వారి జీవితాలు బాగుపడతా యనేది చంద్రబాబుకు తెలుసు. అందుకే దసరా కానుకగా ఆటో కార్మికులు ఒక్కొక్కరికి రూ.15 వేలు అందిస్తు న్నారు. 2.61లక్షల మందికి పైగా ఆటోడ్రైవర్లు లబ్ది పొందనున్నారు. వైసీపీ హయాంలో వారి ధనదాహా నికి కార్మికులు బలయ్యారు. కుట్రలు, కుయుక్తులతో ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే కొందరికి నిద్ర పట్టడం లేదు, సూపర్ సిక్స్ జరగలేదని డైలాగులు పేలుస్తు న్నారు. కార్మికులను రెచ్చగొడుతున్నారు. త్వరలో స్థానిక ఎన్నికల్లో వారి నోర్లు మూతపడనున్నాయని



వ్యాఖ్యానించారు.

**ఆటో కార్మికులపై చిత్తశుద్ధి ఉందా?**

ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు దసరా కానుక ఇస్తున్నట్లు చంద్ర బాబు ప్రకటించారు. దీనిపై వైసీపీ నాయకులు వక్రభాష్యం చెబుతున్నారు. జగన్ ఏ రోజైనా ఆటో కార్మికుల గురించి చిత్తశుద్ధితో ఆలోచిం చారా? అధికారంలో ఉన్నప్పుడు ఆటో యజమాను లకు రూ.10వేలు ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నా రు. వైసీపీ హయాంలో డీజిల్,పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచారు. డీజిల్, పెట్రోల్ ధరలు ఆటో యజమానులకు భారం కాలేదా? వారి ఆర్థిక స్థితిపై దెబ్బగొట్టారు. వారి ఆదాయానికి గండికొట్టారు. ఆటోడ్రైవర్ తీసుకునే చార్జీ కన్నా దాని మెయింటెనెన్స్ ఎక్కువ. వైసీపీ హయాంలో అన్నీ గుంతలమయమైన రోడ్లే. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రోడ్లు చూస్తున్నాం. రోడ్లు బాగుపడడంతో ఆటో డ్రైవర్లు, యజమానుల కుటుంబాలకు మేలు జరిగి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే కుహన మేధా వులు, కుట్రదారులు దుష్ప్రచారం చేస్తున్నారు. ఆటో డ్రైవర్లు తమ వైపే ఉన్నారనే భ్రమలో వైసీపీ నాయ కులు ఉన్నారు. వైసీపీ హయాంలో 15 నెలల కాలం లో ఎన్నిసార్లు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచిందో గుర్తుకు తెచ్చుకోవాలని హితవుపలికారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రీన్ ట్యాక్స్ లేవు.. వేధింపులు లేవు.. యూనిఫాం లేదని వేధించడం లేదు. ఈ కారణాలతో పల్లె నుంచి పట్టణాల వరకు ఆటోలు యథేచ్ఛగా తిరగగలుగుతున్నారు. గతంలో ఆటో స్టాండ్‌లవద్ద జే ట్యాక్స్ కట్టేవారు. నేడు ఆ పరిస్థితులు లేవు. నేడు ఆటో డ్రైవర్ గౌరవంగా, గర్వంగా జీవిస్తు న్నారు. కూటమి ప్రభు త్వానికి కార్మికులు కృతజ్ఞతలు చెబుతున్నారంటే ఎంత మేలు జరిగిందనేది నిదర్శనమని పేర్కొన్నారు.

**కూల్చివేతలతో వారి పరిపాలన మొదలైంది**

జగన్‌కు జ్ఞానోదయం ఎప్పుడవుతుందా అని జనం అనుకుం టున్నారు. కూటమి ప్రభుత్వ పథకాలతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. మెడికల్ కాలేజీలను మంజూరు చేయిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక లాక్కుంటాం, పీక్కుంటామంటున్నా రు. ఆ భయంతోనే జనం వైసీపీని తరిమికొట్టారనే విషయం గుర్తు పెట్టుకోవాలి. వైసీపీది అవివేకమో, మూర్ఖత్వమో, రాక్షసత్వమో, పైశాచికత్వమో తెలియడంలేదు. వైసీపీ అధికారంలోకి రాగానే కూల్చివేత లతో పరిపాలన మొదలుపెట్టింది. పక్క రాష్ట్రానికి చెందిన జత్వాని లాంటి వారినే భయపెట్టారంటే ఎంతటి దుర్మార్గులో తెలుస్తోంది. మద్యాన్ని వైసీపీ వారే తయారు చేసి వారే అమ్మి, వారే ఇబ్బందులు పెట్టారు. వైసీపీ సరఫరా చేసే మద్యంలో అనేక విషపూరిత రసా యనాలు ఉన్నాయని ల్యాబ్‌ల పరిశీలనలో తేలింది. కూటమి ప్రభు త్వం వచ్చాక మద్యం తయారు చేసే డొల్ల కంపెనీలను బయటికి తరిమికొట్టి నాణ్యమైన మద్యం అందిస్తోందని తెలిపారు.

**సాయం చేస్తున్న వారిపై విమర్శలా?**

నేపాల్‌లో చిక్కుకు పోయిన రాష్ట్రానికి చెందిన వారిని రక్షించిన తీరును యావత్ దేశం హర్షిస్తోంది. నేపాల్‌లో చిక్కుకుపోయిన వారిని గుర్తించి అందరి వివరాలు సేకరించి ఒక చోటుకు చేర్చి వారిని క్షేమంగా నివాసాలకు చేర్చి అండగా నిలిచిన లోకేష్‌ను అభినందిస్తున్నారు. నేపాల్‌లో చిక్కుకున్న వారిలో 217 మందిలో 22 మంది కడప జిల్లా వాసులు ఉన్నారు. జగన్ కడప నుంచి ఎంపీగా, కడప జిల్లా పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. జిల్లా వాసుల కుటుంబాన్ని ఆదరించాల్సిన బాధ్యత జగన్‌పై ఉంది. జగన్ రాజకీయ ఎదుగుదలకు సోపానాలైన కడప జిల్లా వాసులు 22 మంది దేశంకాని దేశంలో అల్లాడుతుంటే విలవిల లాడుతుంటే వారిని తీసుకురావాలనే ఆలోచన జగన్‌కు లేదు. వారి గురించి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞాప న కూడా చేయలేదు. జగన్ జిల్లా ప్రజలను లోకేష్ క్షేమంగా ఏపీకి తెస్తే.. వారిపై నిందలు వేయాలనే ఆలోచన ఎలా వచ్చింది? మెడికల్ కాలేజీ టెండర్లు వేస్తే అధికారంలోకి వచ్చాక లాక్కుం టామనడం అవివేకం. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కల, అది జరగని పని. 15 నెలల పాలనలో సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అయింది. రాష్ట్ర ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని దీవిస్తున్నారు. ఈ 15 నెలల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తున్నా రు. అదనంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నారు. చంద్రబాబు పట్టుదల, దీక్ష ప్రజలపై బాధ్యత కలగలిపి సుపరిపాలన అందిస్తున్నా రు. రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉంది. ఇది మంచి ప్రభుత్వమని మెచ్చుకుంటున్నారు. దుర్మార్గులు, దుష్టులు వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేయటం మొదలుపెటారని ధ్వజమెత్తారు.

# సూపర్‌సిక్స్‌ను ఓర్వలేక వైసీపీ దుష్ప్రచారం

- అనంతపురం సభ సక్సెస్‌తో వణుకు
- మోసపూరిత విషప్రచారాన్ని నమ్మొద్దు
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సూర్య



మంగళగిరి(చైతన్యరథం): అనంతపురంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్‌తో వైసీపీలో వణుకు పుడుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన వైసీపీ నాయకుల దుష్ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారు.. అందుకే జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో నిరుద్యోగం 24 శాతంతో దేశంలోనే ఏపీ ప్రథమస్థానం సంపాదించింది. 4 వేల మంది నిరుద్యోగులు, 400 మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అవినీతి, నిర్లక్ష్యం, నిరుద్యోగం ఇవే వైసీపీ పాలనకు వారసత్వం. తాడేపల్లి ప్యాలెస్‌కు నిధులు మళ్లించి పథకాలను లబ్ధిదారులకు అందిం చకుండా జగన్ దోపిడీ చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ మోసపూరిత ప్రచారాలకు నమ్మొద్దని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోంది. కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పిలుపునిచ్చారు.

### విజయవంతంగా సూపర్‌సిక్స్ పథకాలు

ప్రతినెలా ఒకటవ తేదీకి 64 లక్షల మందికి ఇంటి గుమ్మం వద్దకే పెన్షన్లు అందుతున్నాయి. ఇప్పటివరకు ఈ పథకానికి రూ.45 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇదే చంద్రబాబు నాయకత్వంలోని నిబద్ధతకు నిదర్శనం. మహిళల కు ఉచిత బస్సు ప్రయాణంతో వారి కుటుంబా లకు ఖర్చులు తగ్గి 200 కోట్లు ఆదా అయ్యాయి. ఇప్పటివరకు ఐదు కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియో గించుకున్నారు. ఈ పథకం మహిళల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొచ్చింది. రూ.1704 కోట్లతో 2.45 కోట్ల సిలిండర్లు రాష్ట్ర ప్రజలకు అందించాం. ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఈ పథకం వల్ల పేదలకు ఊరట లభిస్తోంది. జగన్ పాలనలో రైతులకు ఇచ్చింది కేవలం రూ.13,500లు. అది కూడా 38 లక్షల మందికే పరిమితం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం 46 లక్షల మంది రైతులకు రూ.20,000 సాయం అందిస్తోంది. అంతేకాక కౌలు రైతులను కూడా ఈ పథకంలో చేర్చింది. రైతులు నిజమైన భరోసా పొందుతున్నారు. జగన్ హయాంలో కేవలం 42 లక్షల మందికే అమ్మఒడిని వర్తింపజేశారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం తో 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేసింది. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ సాయం అం దించి చంద్రబాబు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు.

### ఉద్యోగాలు, పెట్టుబడులు

మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో 16,347 ఉపాధ్యాయ పోస్టులు 15 నెలల్లోనే భర్తీ అయ్యాయి. ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. అంతేకాకుండా రాష్ట్రానికి 11 లక్షల కోట్ల పెట్టుబ డులు తీసుకొచ్చి 10 లక్షల ఉద్యోగావకాశాలు సృష్టించే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. యువతకు ఇది ఆశాజ్యోతి అని వివరించారు.



## ప్రభుత్వ డాక్టర్లపై దాడులు సహించం

- బాధ్యులపై చట్టపరమైన చర్యలు
- వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్

అమరావతి (చైతన్యరథం): చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందిపై దాడులకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్లు, సిబ్బందిపై శుక్రవారం అర్ధరాత్రి కొందరు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సిబ్బంది వ్యవహారశైలిలో లోపాలేమైనా ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యాలే తప్ప భౌతిక దాడులకు పాల్పడడం తగదన్నారు. వైద్య సిబ్బంది నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం సరైన విధానం కాదన్నారు.

# జగన్.. ఇదెక్కడి విషసంస్కృతి?

ప్రభుత్వ పాలనా లోపాలను ప్రజలకు వివరించి.. వారి పక్షాన పోరాడటం –ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బాధ్యత. విశ్వసనీయత కోల్పోయిన జగన్ ఆ పని చేయలేక.. రాజ్యకాంక్షతో చావు శాపనార్థాలు పెట్టే కొత్త ధోరణికి బీజం వేస్తున్నారు. ఇదెక్కడి విషసంస్కృతి జగన్?

గద్దెమీదున్నంత కాలం మీడియాను దగ్గరకు రానివ్వలేదు జగన్. మాజీ అయ్యాక మాత్రం గంటల తరబడి మీడియా గోష్టులు నిర్వహించడం కొత్త పరిణామం కాకపోదు. ఈమధ్య మీడియా సమావేశంలో యూరియా కొరత, మెడికల్ కాలేజీలు, ఆరోగ్యశ్రీ గురించి అలవాటైన అబద్ధాలే మాట్లాడారు. పోనీ ప్రభుత్వ విధానాలపై మాట్లాడే హక్కు ప్రతిపక్షానికి ఉంది అనుకున్నా.. ఇవే ప్రస్తావన అసెంబ్లీకి వెళ్లి ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్నార్థకం. ప్రజలివ్వని ప్రతిపక్ష హోదా.. ప్రభుత్వమిస్తేనే అసెంబ్లీకి వస్తామని డిమాండ్ చేయడం.. అప్రజాస్వామిక పెత్తందారీ పోకడలకు పరాకాష్టే. తనకు 40 శాతం ఓట్లుపడ్డాయని చెప్పుకొనే జగన్.. మా తరపున అసెంబ్లీలో మాట్లాడటానికి ఎందుకు వెళ్లరని అదే ఓటర్లు ప్రశ్నిస్తున్నా సమాధానం లేదు. ప్రజలివ్వని హోదా కోసం మూర్ఖంగా మంకుపట్టు పట్టడం.. జగన్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రజాస్వామ్య విలువలకు గోరీ కట్టడంలో జగన్ ఎంతగా ఆరితేరారో ప్రజలు అర్థం చేసుకోవాలి.

ఇప్పుడు కొత్తగా –ప్రత్యర్థి పార్టీ నేతల చావు కోరుకోనే దిగజారుడు నైజానికి బీజం వేసిందీ, వేస్తున్నదీ జగన్‌రెడ్డి. రాజకీయాలలో అభిప్రాయ వైరం సహజం. కానీ శత్రువులుగా వ్యవహరించడం దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో అధికారపక్షం, ప్రతిపక్షం రెండూ నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలే తప్ప.. ప్రత్యర్థులను 'బావిలో దూకి చావాలంటూ' పదే పదే కోరుకోవడం అత్యంత హేయమైన విష సంస్కృతి. ఒక మాజీ ముఖ్యమంత్రికి ఉండాల్సిన కనీస సంస్కారం.. జగన్‌రెడ్డి భాషలోను, భావంలోను లోపించడం.. అతడిని నాయకుడిగా చూస్తున్న ప్రపంచం సిగ్గుపడాలి. జగన్‌రెడ్డి జుగుప్సాకరమైన భాష వినాల్సి వస్తున్నందుకు రాష్ట్ర ప్రజలు తమను తామే నిందించుకోవాలి. పంకిలమైన భాషను ప్రయోగించడం.. జగన్‌రెడ్డికి ఇదే మొదటిసారి కాదు. 2019కి ముందూ అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుపై అమలిన భాషా ప్రయోగానికే సాహసించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నపుడూ.. రాష్ట్ర ప్రజలు బలవంతంగా దింపేసిన తరువాతా.. జగన్ ధోరణిలో వీసమెత్తు మార్పూ లేదు. పవిత్ర శాసనసభలోనే ప్రతిపక్ష నేత కుటుంబంపై నోరుపారేసుకొని.. సభాగౌరవాన్ని మంటగలిపిన హేయ చరిత్ర జగన్ పార్టీది. అధికారం దక్కలేదన్న అక్కసు, అసహనంతో జగన్.. స్థాయి దిగజారి మాట్లాడటం ఇటీవలి కాలంలో మరీ ఎక్కువైంది!

అనంతపురంలో కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్– సూపర్ హిట్' సభను నిర్వహించిన సమయంలో.. జగన్‌రెడ్డి తాడేపల్లిలో కూర్చుని తనకు నచ్చిన మీడియాను పిలిపించుకొని.. రెండు గంటలకుపైగా ప్రభుత్వంపై, సీఎం డిప్యూటీ సీఎంలపై అలవాటైన అబద్ధాలతో నోటికి వచ్చినట్టు దూషించారు. యూరియాపై విషపత్రిక సాక్షిలో అచ్చేసిన కట్టుకథలను ప్రస్తావిస్తూ.. ప్రభుత్వాధినేతలు ఏదైనా బావి చూసుకుని దూకాలంటూ శాపనార్థాలూ పెట్టారు. పదిహేను నెలల పాలనా విజయాలను రాష్ట్రం మొత్తం సంబరం చేసుకుంటున్న తరుణంలో.. కూటమి ప్రతిష్టను ఓర్వలేని జగన్ ఆక్రోశానికి.. ఆ కారుకూతలు నిదర్శనం కాకపోదు. ప్రజాజీవితంలో ఉండీ సభ్యత సంస్కారాలకు తిలోదకాలిస్తూ.. వాచాలత్వాన్ని ప్రదర్శిస్తున్న జగన్ ధోరణి నీచాతినీచం. ప్రజల కోసం సర్వం త్యాగంచేసిన మహామహులకు జన్మనిచ్చిన తెలుగుగడ్డపై జగన్‌లాంటి అల్పులు రాజకీయాలలో మనగలగడం రాష్ట్రానికి శాపమే! ఏ సందర్భాన్నీ వదలకుండా.. అన్ని సందర్భాలలో విష సంస్కృతికి రాట వేస్తున్న జగన్.. రాజకీయాలకు కచ్చితంగా అనర్హుడు. వివేకంలేని వ్యాఖ్యలు, కక్షపూరిత విధానాలు, బూతుల భాషతో ప్రత్యర్థులకు శాపనార్థాలు పెట్టడం.. జగన్ తన అజ్ఞానాన్ని తానే బయటపెట్టుకోవడం లాంటిది. జగన్ ప్రయోగిస్తోన్న భాష ఇంటా బయట వెగటు పుట్టిస్తోంది. ఐదేళ్లు అధికారమిచ్చి అందలం ఎక్కిస్తే.. ఏపీని అధోగతి పాల్జేసినందుకే 2024 ఎన్నికల్లో జగన్ పార్టీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేసి.. నిలువు బావిలోకి తోసేశారన్న విషయం అజ్ఞానికి అర్థంకాకపోవడం బాధాకరం. జగన్ నోట చావు మాట తప్ప రెండో మాటలేదు. చావు రాజకీయాల్లోంచే వైసీపీ పుట్టుకొచ్చింది. చావు రాజకీయాలతోనే ఒకసారి అధికార పీఠమెక్కింది. చావు రాజకీయాలలో జగన్‌ను మించిన నేతలెవరన్న ప్రశ్నకు –చావు తెలివితేటల జగనే సమాధానం చెప్పాలి.

సొంత నియోజకవర్గంలో రెండు జెడ్పీటీసీలు కోల్పోయి.. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఉనికే ప్రశ్నార్థమైందన్న ఉక్రోషంతో 'చావు' మాటలు మాట్లాడుతున్న జగన్ పిచ్చి పీక్స్‌కు చేరిందన్న విషయం రాష్ట్ర ప్రజలకు అర్థంకానిదేం కాదు. జగన్ నిరాశా నిస్పృహలు పరాకాష్ఠకు చేరాయి. రాజకీయ గౌరవాన్ని విస్మరించి.. నోరు పారేసుకోవడం జగన్ అజ్ఞానానికి, అహంకారానికి నిదర్శనం. వైసీపీ ఐదేళ్ల ఏలుబడిలో ప్రజలను ఏం ఉద్ధరించారో చెప్పుకోవడానికి ఏమీలేని జగన్ ముఠా.. జనం దృష్టి మళ్లించేందుకు వికృత రాజకీయాలకు పాల్పడటం.. ఏపీకి ఏలినాటి శని పట్టినట్టే భావించాలి. తాను అధోగతి పాల్జేసిన ఏపీని.. చంద్రబాబు పునర్నిర్మించటాన్ని చూసి ఓర్వలేకపోతున్న జగన్.. తన పాలనా వైఫల్యాలు బయటపడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వాధినేతలపై కాలకూట విషం చిమ్మడం.. సంస్కారహీనమే! చదువు, సభ్యత, సంస్కారంలేని ప్రబుద్ధులు ఇంతకుమించిన మంచి భాష ప్రయోగిస్తారని ఆశించడం అత్యాశే!

పాతాళంలోకి నెట్టబడిన వైసీపీ.. తిరిగి లేవలేదన్న భయాందోళనతో జగన్ సతమతమవుతున్నారనడానికి –ఆయన మాటల్లో కనిపస్తోన్న భయం నిలువెత్తు దర్పణం. అదే –పరువు తక్కువ భాషా ప్రయోగానికి కారణమవుతోంది. 'నేను జనాన్ని ఉద్ధరించాను'.. 'నేనే దీన జన బాంధవుడి'నని ఊదరగొట్టినంత మాత్రాన.. జనం నమ్మి మళ్లీ ఓట్లేస్తారనుకోవడం జగన్ భ్రమ. దిగజారుడు రాజకీయాలతో జనాన్ని మళ్లీ ఏమార్చాలని చూస్తున్నారు జగన్. నియమ నిబంధనలు అతిక్రమించి దూషణలకు దిగుతున్న నేతలపై తక్షణమే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే –ప్రజాస్వామ్య విలువలకు పరిరక్షణ.

ప్రపంచంలోనే ఉన్నత ప్రమాణాలు కలిగిన దేశంగా భారత్ మన్నన అందుకుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రజలే వెన్నుముక. విద్వేష, అసభ్యకర వ్యాఖ్యలు చేసే నేతలను విజ్ఞతతో తిరస్కరించి.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడే నిజమైన నేతలకు పట్టంగట్టాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పెడ ధోరణులను దునుమాడి.. కొత్త అధ్యాయాలు లిఖించాలి. అన్ని పార్టీలు తమ సభ్యులకు ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలు చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి చర్యలు చేపట్టగలిగితేనే.. పెడధోరణులకు ఫుల్‌స్టాప్ పెట్టినట్టు. లేదంటే.. ఈ విషసంస్కృతి మరింత విశృంఖలమయ్యే ప్రమాదం లేకపోలేదు.

-నీరుకొండ ప్రసాద్

# విశాఖలో రూ. వెయ్యి కోట్లతో రెండు కీలకమైన పనులు

## మాజీమంత్రి, భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మధురవాడ (విశాఖపట్నం): శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మధురవాడలో రూ.వెయ్యి కోట్లతో రెండు కీలకమైన ప్రాజెక్టులు మొదలు కాబోతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6వ వార్డులో రూ. 1.72 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లకు వైభవ్ నగర్ లో శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐ.ఎఫ్.సి.) నిధులు రూ.535 కోట్లతో 38 ఎం.ఎల్.డి. సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు, 400 కిలో మీటర్ల పొడవున సీవేజ్ లైన్ నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. ఇందులో రూ.498 కోట్లు ఐ.ఎఫ్.సి. ఇస్తుండగా, మిగిలిన మొత్తాన్ని జీవీఎంసీ భరిస్తుందని వివరించారు. భవిష్యత్ లో మధురవాడకు తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా రూ.500 కోట్లతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఇవి కాకుండా మధురవాడ జోన్లో రూ.120 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభమైన తర్వాత మధురవాడ అభివృద్ధి పుంజుకుంటుందన్నారు.

### జగన్ మతి భ్రమించి మాట్లాడుతున్నారు..

అనంతపురంలో కూటమి సభ విజయవంతం కావడంతో జగన్రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. జగన్ ప్రారంభించిన 17 మెడికల్ కాలేజీల్లో ఐదు మాత్రమే పూర్తయ్యాయన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి ఖర్చు చేసిన రూ.500 కోట్లతో నర్సీపట్నం మెడికల్ కాలేజీని పూర్తి చేసి ఉండవచ్చన్నారు. ఇప్పటికైనా అతని వైఖరి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో వైకాపా సింగిల్ డిజిట్కు పరిమితమవుతుందని విమర్శించారు.

### రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించిన గంటా

మధురవాడ శిల్పారామంలో 9వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆనంద్ తైక్వాండో అండ్ మార్షల్ ఆర్ట్స్, వైజాగ్ అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బౌట్ను ప్రారంభించి పోటీలను తిలకించారు.

# వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం



అమరావతి, చైతన్యరథం): పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్ గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్ గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# మళ్లీ సింహాచలేశుని ఆభరణాల తనిఖీ

సింహాచలం, (చైతన్యరథం): సింహాచలం దేవస్థానం ఆభరణాల తనిఖీ కొనసాగుతోంది. కడపకు చెందిన ప్రభాకరాచారి సింహాచలంలో ఆభరణాల లెక్కల్లో అవకతవకలు జరిగాయని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దేవాదాయశాఖ ఆర్జేసీ జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారితో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఆభరణాల తనిఖీచేయించారు. ఆయన ప్రాథమిక నివేదికను అందజేశారు. తుది నేవేదికను కోరుతూ అయిదుగురుసభ్యుల కమిటీని నియమించారు. ఇందులో భాగంగా ఆ కమిటీ గత నెల 9 నుంచి దపదపాలుగా ఆభరణాల తనిఖీ చేపట్టింది. శుక్రవారం కొండ దిగువన యూనియన్ బ్యాంకు, ఉప దేవాలయాలు,ప్రధాన ఆలయంలో అర్చకులు వద్ద ఉన్న ఆభరణాల తనిఖీ జరిగినట్లు దేవస్థానం డిప్యూటీ ఈవో సింగం రాధ తెలిపారు. తనిఖీ చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. శనివారంతోముగించేందుకు అవకాశం ఉందన్నారు. తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటిఅనుమానాలకు తావులేదని స్పష్టం చేశారు.





నూతనంగా విజయనగరం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రామసుందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపిన విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

# పేదలను ఆదుకుంటున్న సీఎం సహాయనిధి



## ఎల్వోసీలు అందజేసిన బోడే సురేష్

పెనమలూరు, (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం పోరంకి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యాలయంలో, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని అత్యవసర పరిస్థితులలో చేయాల్సిన చికిత్స కొరకు పేద ప్రజలకు అండగా ఉండేలా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్వోసీ రూపంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని, తెదేపా నాయకులు బోడే సురేష్ తెలిపారు. అలా దరఖాస్తు చేసిన నియోజకవర్గంలోని ముగ్గురు లబ్ధిదారుల కుటుంబసభ్యులకు మంజూరు అయిన ఎల్వోసీ అనుమతి కాపీలు తెదేపా నాయకులు బోడే సురేష్ అందజేశారు. మారుపూడి ధనకోటేశ్వరరావు, అనుమోలు ప్రభాకర్, కోయ ఆనంద్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో పెనమలూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 876 మంది పేద కుటుంబాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 8,09,64,231/- రూపాయలను అందించారని, గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం కళింగపట్నం, కే మత్స్యలేసం వమరవల్లి, తొనంగి, బందరువానిపేటలోని లీడర్ విత్ కేడర్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

# చంద్రబాబు పాలన పది కాలాలు సాగాలి

## మెగా డీఎస్సీలో ఎన్నికైన అభ్యర్థులకు అభినందన కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు, (చైతన్యరథం): చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శిక్షణ తీసుకుని, ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణులైన 36 మంది అభ్యర్థులకు అభినందన కార్యక్రమం ఏలూరు సీఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ చింతమనేని ఏర్పాటు చేసిన ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులు శిక్షణ తీసుకుని తమ కలలు నెరవేర్చుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా 36 మంది యువతీ యువకులు టీచర్లుగా ఎంపికవటం చాలా గొప్ప విషయమన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం చేస్తున్న ప్రభాకర్‌కుఅభినందనలు తెలియ చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ అన్న మాట నిలబెట్టుకుంటూ మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. నిరంతరం రాష్ట్ర ప్రజల గురించి, భవిష్యత్ తరాల గురించి ఆలోచించే చంద్రబాబు వంటి నాయకుడిని, ఇటువంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. మరో 20 ఏళ్ళు టీడీపీ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటే రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా ఎస్పీ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మెగా డిఎస్సీ అభ్యర్థులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేయడమే లక్ష్యం

## ఆమదాలవలస ఎమ్మెల్యే పీయూసీ చైర్మన్ కూన రవి కుమార్



ఆమదాలవలస, (చైతన్యరథం): నియోజకవర్గంలోని పొందూరు మండలంలోని లోలుగు గ్రామం నుండి విఆర్ గూడెం కు 390 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన నూతన బీటీ రోడ్డును శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు బీటీ రోడ్లు, కాలువలు, తాగునీరు, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు కూడా కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం ఇస్తుందని, అభివృద్ధి పనులను మరింత పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కూన రవికుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి అధికారులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యానికే నా ప్రాధాన్యత

## గోపాలపురం ఎమ్మెల్యే ఎమ్మీరాజు వెల్లడి

గోపాలపురం, (చైతన్యరథం): దేవరపల్లి మండలంలోని దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన కొత్త అంబులెన్స్‌ను ప్రారంభించానని ఎమ్మెల్యే ఎమ్మీ రాజు వెల్లాడించారు. ఆపద సమయంలో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఈ అంబులెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించగల సామర్థ్యాన్ని కలిగిన ఈ సేవ గోపాలపురం నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని న్ముతున్నానన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నా కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని పేర్కొన్నారు.

# చింతమనేని ట్రస్టు సేవలు ప్రశంసనీయం

## ఏలూరు ఎమ్మెల్యే బడే చంటి కితాబు

చింతలపూడి, (చైతన్యరథం): చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డీఎస్సీ ఉద్యోగం సాధించిన విద్యార్థులకు సీఆర్ రెడ్డి కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బడేటి చంటి మాట్లాడుతూ దృఢ సంకల్పంతో చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చింతమనేని ప్రభాకర్ ఇంతటి గొప్ప కార్యక్రమం చేయడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగం సాధించిన 38 మంది విద్యార్థులునీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పుట్ట మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, డిఎస్పి శ్రావణ్ కుమార్, ఏలూరు ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, దెందులూరు ఏఎంసీ చైర్మన్ రామ సీత తదితరులు పాల్గొన్నారు.



# పేదల వైద్యానికి సీఎం చంద్రబాబు చొరవతో సత్వరం నిధుల విడుదల

## పేద కుటుంబాలకు సుమారు రూ:24.49.511లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి పార్థసారథి

నూజివీడు, (చైతన్యరథం): పేదల మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, రాష్ట్రంలో 5కోట్ల ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని అన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి మండలంలో 17మంది కుటుంబాలకు సుమారు, రూ,6.99.041లక్షలు, ఆగిరిపల్లి మండలంలో ఆరు కుటుంబాలకు రూ,1.95.152లక్షల, ముసునూరు మండలంలో 7 కుటుంబాలకు రూ,3.15.132లక్షల, నూజివీడు మండలంలో 6గురి కుటుంబాలకు, రూ,3.97.473లక్షల నూజివీడు పట్టణానికి చెందిన 8మంది కుటుంబాలకు రూ.5.28.678లక్షల ఇతర ప్రాంతాలకు చెందిన 8మంది రూ.3.14035లక్షల మొత్తం 52మంది కుటుంబాలకు సుమారు రూ.24.49.511లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబాల వారు మాట్లాడుతూ తాము ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బిల్లులు మంజూరు చేయమని మంత్రిని కోరగా తక్షణమే స్పందించి కొన్ని రోజులకే చెక్కులు మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు అందజేశారన్నారు. నియోజకవర్గానికి చెందిన వారు గతంలో వైద్యం చేయించుకొని ఉన్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు,నిపుణులైన సిబ్బంది, అందుబాటులో ఉన్నారని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడిలా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సహచరుడిగా సేవలందిస్తా

### గుడివాడ ప్రజలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ



గుడివాడ సెప్టెంబర్ 13: ప్రజలతో కలిసి ఉంటూ వారి సహచరుడిగా సమస్యల పరిష్కరించడంలోనే నాకు సంతృప్తి ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. గుడివాడ పట్టణం 8వ వార్డు సచివాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం ఉదయం అధికార యంత్రాంగం తో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర వార్డులకు చెందిన ప్రజానీకం తమ సమస్యల వినతులను ఎమ్మెల్యే రాముకు అందించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యల పరిష్కారానికి త్వరగతిన చర్యలు తీసుకుంటానని వినతులు ఇచ్చిన వారికి అయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న త్రాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టామని, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నన్ను నమ్మి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. అర్జీలను అందించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థికపరమైన అంశాలు తప్ప అత్యధిక శాతం సమస్యలను రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియజేశారు. పథకాలు అమలులో ప్రభుత్వ పాలసీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పథకాల అమలులో సమస్యలు తలెత్తితే గుడివాడ ప్రజా వేదిక కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆయన సూచించారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు బాబీరాజు, మున్సిపల్, రాజేష్, ఎలక్ట్రాన్సత్యనారాయణ, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, ఆర్నేపల్లి పాండురంగారావు, వడ్డాది నాగరాజు, చీకటి శేషు, తోట వెంకటేశ్వరరావు, సయ్యద్ జబిన్, ఇమాన్యుయల్,, ఏడుకొండల, శారద, తోట వెంకటేష్, మున్సిపల్ రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీది దోపిడీ చరిత్ర.. కూటమిది రక్షణ కర్తవ్యం!

### అవినాష్ ఆరోపణలన్నీ అవాస్తవాలే ఖండించిన ఎమ్మెస్ బేగ్



విజయవాడ, (చైతన్యరథం): వైసీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ ఖండించారు. ప్రజల దృష్టిని మళ్లిండమేగాక తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని అన్నారు. శనివారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే ప్రజల ఆస్తులు, దేవాలయాల భూములు రక్షించబడ్డాయన్నారు, కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మాత్రం రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల దేవాలయ భూములు అక్రమంగా అమ్మేశారని అన్నారు. కాపాడాల్సిన దేవాదాయ భూములను గత ప్రభుత్వంలో వైసీపీ మాఫియా కబ్జా చేసిందన్నారు. ప్రజల నిధులను దోచుకుని మాఫియా రాజ్యం నడిపారని విమర్శించారు. ఇప్పుడు దేవాలయ భూముల విషయంలో కూటమిపై వీళ్ళు ఆరోపణలు చేయడం అర్ధరహితమన్నారు. వైసీపీకి "దోపిడీ" చరిత్ర ఉంది, కూటమికి "రక్షణ" కర్తవ్యముందని అన్నారు. విజయవాడ ఉత్సవ్ విషయంలో కూడా అవినాష్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దసరా ఉత్సవాలను అడ్డుకోవడం ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలకు భక్తి, సాంస్కృతికం, వినోదం, ఆర్థిక అభివృద్ధి కలిగించే విధంగా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. దేవాలయ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని గౌరవంతోనే ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దేవాలయ భూముల రక్షణ పేరుతో వైసీపీ చేస్తున్న ఈ అబద్ధపు రాజకీయాల్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. వైసీపీ చేసిన దోపిడీకి భయపడి, ప్రజల మద్దతు కోల్పోతున్నందుకే ఇలా అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చూసింది ఒక్కటేనన్నారు. వైసీపీ భూముల దోపిడీ, అవినీతి, మాఫియా తద్వారా మీరు 11 సీట్లకే పరిమితమయ్యారని తెలుసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యం, అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం రక్షణ కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# విభిన్న ప్రతిభావంతులు, ఉద్యోగులు, టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### ప్రజా గ్రీవెన్స్‌లో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి హామీ



గుంటూరు, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వివరించగా, ఎమ్మెల్యే వాటిని విని సంబంధిత అధికారులకు పంపించి తక్షణ పరిష్కారానికి ఆదేశించారు. ప్రధానంగా బృందావన్ గార్డెన్స్‌లోని అంధుల, విభిన్న ప్రతిభావంతుల వసతి గృహంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని వినతి చేస్తూ, వసతి గృహాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని విభిన్న ప్రతిభావంతులు కోరారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ నాయకులు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు కంభంపాటి రాధాకృష్ణమూర్తికి రావలసిన రూ.5,28,239/- లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ తక్షణం విడుదల చేయటానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ టీ.యఫ్ సంఘ నాయకులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వ కాలంలో ఎదురైన ఇబ్బందులను గుర్తుచేసి, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా ప్రధాన డిమాండ్లు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు విడుదల చేయడం, సిపిఎస్‌ను రద్దు చేసి మెమో నెం.57ను అమలు చేయడం, 12వ వేతన సవరణ కమిషన్‌ను నియమించి ఐఆర్ ప్రకటించడం, అన్ని రకాల బకాయిలు చెల్లించడం, ఈహెచ్ఎస్ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం, యాప్ మరియు అసెస్మెంట్ బుక్లెట్ విధానాలను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. అన్ని వినతులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఉద్యోగులు, ఉపాధ్యాయులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేస్తూ, వారి డిమాండ్లను ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పొగాకు కొనుగోళ్లకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

### వెల్లడించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్
### ఘనంగా సన్మానించిన పొగాకు రైతులు

ఏలూరు, చైతన్యరథం): అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం నుంచి అనుమతులు సాధించిన ఎంపీకి రైతుల అభినందనల వెల్లువెత్తాయి. శనివారం ఉదయం ఏలూరు శాంతి నగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయానికి వందలాదిగా తరలివచ్చిన పొగాకు, పామాయిల్ రైతులు ఎంపీని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో పొగాకు, పామాయిల్ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. రైతుల ఇబ్బందులపై పలుమార్లు తాను పార్లమెంట్‌లో మాట్లాడటంతోపాటు, కేంద్ర వాణిజ్య, వ్యవసాయ మంత్రులను కలిసి సమస్యలను వివరించిన మీదట, స్వల్ప పెనాల్టీతో.. కేంద్రం అనుమతించిన దాని కంటే రైతులు అదనంగా పండించిన పొగాకును కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. ఆయిల్ పామ్‌కు కూడా సరైన ధర లభించేట్లు ఒత్తిడి తేగలిగామన్నారు. తాజాగా పామాయిల్ గెలలకు మంచి ధర లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా పొగాకు, పామాయిల్ రైతు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ తమ సమస్యలను చెప్పగానే, కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు రుణపడి ఉంటామన్నారు. ఇటువంటి ఎంపీ దొరకడం ఏలూరు పార్లమెంట్ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

శనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. రైతులు, ప్రజలు భారీగా తరలి రావడంతోఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. నియోజకవర్గాల్లో సమస్యలపై పలువురు వినతి పత్రాలు ఇచ్చారు. వినతులు పరిశీలించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేసారు.

#### డిసెంబర్ నాటికి
#### జంగారెడ్డి గూడెం రహదారి పనులు

?జంగారెడ్డిగూడెం ఏలూరు రహదారి పనులు నిలిచిపోవడంపై కాంట్రాక్టరుని, ఆర్ %�d%బీ అధికారులను పిలిచి మాట్లాడారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ డిసెంబర్ నాటికి పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఎంపీ ఆదేశించారు.

#### ఏలూరు జిల్లా మీదుగా
#### నూతన జాతీయ రహదారి

?ఖమ్మం – కొవ్వూరు జాతీయ రహదారిపై జంగారెడ్డిగూడెం నుంచి ద్వారకాతిరుమల – ఏలూరు – కైకలూరు – కత్తిపూడి మీదుగా నూతన జాతీయ రహదారిని ప్రతిపాదిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త రహదారి కోసం త్వరలో ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపుతామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.




# జీటీ రోడ్డుపై గుంతలు వెంటనే పూడ్చండి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, (చైతన్యరథం): నగరంలో భారీ వర్షాల కారణంగా జీటి రోడ్డుపై ఏర్పడిన గుంతలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం స్వయంగా పరిశీలించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుంతలను వెంటనే పూడ్చి, ఎప్పటికప్పుడు రోడ్డు పరిస్థితిని పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చుట్టుగుంట సెంటర్ నుండి మార్కెట్ సిగ్నల్ వరకు కొత్త బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజలు నాణ్యమైన రహదారులపై సురక్షితంగా ప్రయాణించడానికి చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం మా బాధ్యత అన్నారు. ప్రజల భద్రత, సౌకర్యం కోసం రహదారి అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# ఈనెల 22 నుంచి తిరుచానూరులో నవరాత్రి ఉత్సవాలు



## పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు

తిరుపతి, (చైతన్యరథం): తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. అక్టోబరు 2వ తేదీ విజయదశమినాడు శ్రీపద్మావతి అమ్మవారు రాత్రి 7.45 గంటలకు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఆర్జిత సేవలు రద్దు నవరాత్రి ఉత్సవాల కారణంగా ఈ 10 రోజుల పాటు కల్యాణోత్సవంను రద్దు చేశారు. అదేవిధంగా, సెప్టెంబరు 26న లక్ష్మీపూజ సేవలు రద్దయ్యాయి.



# టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

## పాల్గొన్న అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల, (చైతన్యరథం): టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా శ్రీ సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అపదలో అండగా సీఎం సహాయనిధి

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, 53 మంది లబ్ధిదారులకు 31 లక్షల రూపాయల చెక్కులు అందజేత



కందుకూరు, (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా 53 మంది లబ్ధిదారులకు 31 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స చేయించుకునే పేదలకు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి సహాయం పేదలకు అందలేదని విమర్శించారు. గుడ్లూరు మండలం: 6 మంది లబ్ధిదారులకు 4.22 లక్షలు, ఉలవపాడు మండలం: 5 మంది లబ్ధిదారులకు 4.50 లక్షలు, లింగసముద్రం మండలంలో 13 మంది లబ్ధిదారులకు 5.04 లక్షలు, కందుకూరు మండలంలో 5 మంది లబ్ధిదారులకు ?4.17 లక్షలు, కందుకూరు పట్టణంలో 6గురు లబ్ధిదారులకు 5.70 లక్షలు, వలేటివారిపాలెం మండలంలో 12 మంది లబ్ధిదారులకు 7.60 లక్షలు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకుడు కందుకూరు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, పూరిమెట్ల గురునాథం, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, తల్లపనేని రవీంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఊటుకూరులో వైసీపీకి గట్టిదెబ్బ

## అనుచర వర్గంతో టీడీపీలో చేరిన ఎంపీటీసీ సభ్యుడు గవ్వల మల్లికార్జున

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కాకర్ల

వింజమూరు, (చైతన్యరథం): వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీలో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు శనివారం రాత్రి ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ సమక్షంలో ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున, వారి అనుచర వర్గం తెలుగుదేశం తీర్థం పుచ్చుకుంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వైసిపి ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున, వారి అనుచర వర్గానికి తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడతానన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందిస్తున్న సేవలకు ఆకర్షితుడునై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ సభ్యులు యాకసిరి భవాని, పల్లా పురుషోత్తం, పెద్దన్న, జయంత్ రెడ్డి, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, తదితరులు ఉన్నారు.







## వాగు పొంగుతున్నా లెక్క చేయలేదు

## గర్భిణికి టీకా వేయడానికి వెళ్లిన ఆశా వర్కర్

పార్వతీపురం, (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లాలో ఏఎన్ఎం, ఆశ వర్కర్ తమ వృత్తి పట్ల నిబద్ధతను చాటుకున్నారు. సాలూరు మండలం తోనాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన గ్రామాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి పెద్ద ఏరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఏరుకు అవతలి వైపు గ్రామాలకు వెళ్లడం కష్టంగా మారింది. ఆశా వర్కర్తో కలిసి ఏఎన్ఎం సావిత్రి వరద ఉధృతిని చూసి వెనకడుగు వేయకుండా గర్భిణీలకు టీకాలు వేసేందుకు ఏరు దాటి వెళ్లారు. మహిళలైనా భయపడకుండా సమయానికి వెళ్లి గర్భిణీలకు టీకాలు వేసినందుకు వారిని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అజయ్ అభినందించారు.



# అమరావతిపై వైసీపీ మరోసారి దొంగ నాటకాలు

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ధ్వజం



దర్శి, (చైతన్యరథం): రాజధాని అమరావతిపై వైసీపీ సకలశాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడడం మరోసారి రాజధాని రైతులను మోసం చేయడమేనని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారం ఉన్న ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి మూడు ముక్కలు ఆడినందుకే ప్రజలు తిరస్కరించి సంచలన తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు మరోసారి గుంటూరు విజయవాడ మధ్య రాజధాని నిర్మిస్తామని అమరావతి ఒకటే రాజధాని అని సజ్జల కల్లబొల్లి మాటలు చెప్పడం చూస్తే మరోసారి ప్రజలను దగా చేయడానికి కుట్ర పన్నుతున్నారని అర్థమవుతోందన్నారు. ఆనాడు రాజధాని రైతులపై, మహిళలపై లాఠీచార్జిలు చేసి దాడులు చేసి కేసులు పెట్టిన విషయం ఇంకా మర్చిపోలేదన్నారు. ఆ గాయాలు రైతులకు ఇంకా మానలేదన్నారు. రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కు నెట్టివేసి రాజధానిని నాశనం చేసి రాజధానిని స్మశానంగా మార్చి రైతన్నలను నట్టేట ముంచిన వైసీపీకి రాజధాని గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డిలో రాజధానిపై మార్పు వస్తే అసెంబ్లీకి వచ్చి మూడు ముక్కలు ఆడి రాష్ట్ర ప్రజలను దగా చేసామని ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించాలని డాక్టర్ లక్ష్మి డిమాండ్ చేశారు. అలా కాకుండా మరోసారి రైతులలో అభద్రత కలిగించే సజ్జల మాటలు ప్రజలు విశ్వసించరని ఆమె పేర్కొన్నారు. 15 నెలల కూటమిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాబోయే మూడేళ్లలో అద్భుతమైన నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతారని అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు చూస్తే అర్థమవుతుందన్నారు. అధికారం కోసం మరోసారి ప్రజలను మోసం చేసే విధంగా ఊసరవెల్లిలా రంగులు మార్చే తత్వం వైసీపీని ప్రజలు విశ్వసించరని, మరోసారి వైసీపీని నమ్మి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వ అండగా మంత్రి లోకేష్ చొరవతో..



## క్షేమంగా స్వస్థలాలకు చేరుకున్న నేపాల్ బాధితులు

రైల్వే కోడూరు, (చైతన్యరథం): నేపాల్‌లో చిక్కుకున్న రాయలసీమ ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది. మానవతా మూర్తి మంత్రి లోకేష్ చొరవతో రాయలసీమవాసులు స్వదేశానికి చేరుకున్నారు. బాధిత తెలుగు ప్రజలకు రేణిగుంట విమానాశ్రయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఘన స్వాగతం పలికారు. నేపాల్ సంక్షోభంలో చిక్కుకున్న 40 మంది తెలుగు ప్రజలను కూటమి ప్రభుత్వం చేర్చింది. ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన 40 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పలువురు ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి స్వదేశానికి చేరుకున్న తెలుగు ప్రజలకు ఘన స్వాగతం పలికారు. నేపాల్ రాయబారి కార్యాలయంతో సమన్వయం చేసి, ప్రత్యేక విమాన ఏర్పాట్లతో బాధితులను తిరిగి తీసుకొచ్చినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. "ప్రపంచంలో ఎక్కడైనా తెలుగు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా, మా ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకం కలిగిస్తున్నాం" అని ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు. తమను సురక్షితంగా స్వదేశానికి చేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సజ్జల మోసపూరిత మాటలు



## మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్

గుంటూరు, (చైతన్యరథం): అమరావతిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణా రెడ్డివి మోసపూరిత వ్యాఖ్యలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. సజ్జల అమరావతి ప్రాంతంలో సంచరిస్తున్న తెల్లత్రాచు లాంటి వ్యక్తి అని విమర్శించారు. 2024 ఎన్నికల్లో రాజధాని రైతులు బుద్ధి చెప్పినా వైకాపా నాయకులు మారలేదన్నారు. అవేమాటలు, అవే మోసాలుగా వారి ధోరణి సాగుతోందని అసహనం వక్తం చేశారు. 2029లో అధికారంలోకి వస్తే అమరావతి నుండే పాలన అందిస్తామంటున్నారు. జగన్ స్టాండ్ మార్చారంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వాళ్లకు అర్థమైంది. మూడు రాజధానులు విషయంలో జగన్ మొండిగా ఉంటారని, అసెంబ్లీకి వచ్చి అమరావతి రాజధాని అని చెప్పాలని డిమాండ్ చేశారు.



**వ్యవసాయ మార్కెట్‌ను శనివారం ఎమ్మెల్యే బీవీ జయనాజేశ్వరరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న జంబో షెడ్డు, రైతు బజారు నిర్మాణంకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మార్కెట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మల్లయ్య, కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.**

# రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల

## ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, (చైతన్యరథం): రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు చెందిన 41మంది లబ్దిదారులకు 31లక్షల, 39వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో 16మంది లబ్దిదారులకు 10లక్షల 72వేల 5 వందల రూపాయల విలువైన చెక్కులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా పంపిణీ జరిగింది. అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామానికి చెందిన తగరకుంట వెంకటలక్ష్మమ్మకి 35వేలు, నరసనాయునికుంట గ్రామానికి చెందిన వెంకట నారాయణకు 30వేలు, కొడిమి గ్రామానికి చెందిన బండి తిప్పన్నకు 38వేలు, నరసనాయునికుంట గ్రామానికి చెందిన సంగా రమణకు 62వేల వంద రూపాయలు పాపంపేట గ్రామానికి చెందిన నాగేంద్రమ్మకు 20వేలు, తమ్మినేని శ్రీనాథ్ బాబుకు 2లక్షల 27వేలు ఆత్మకూరు మండలం ఆత్మకూరు మండలకేంద్రానికి చెందిన అంకె కృష్ణయ్యకు 30వేలు, పంపనూరు గ్రామానికి చెందిన అక్కమ్మకు 24వేలు, పి యాలేరు గ్రామానికి చెందిన కొండూరు లక్ష్మీదేవికి 32వేల 3వందలు, సనప గ్రామానికి చెందిన బలిజ ఆదిలక్ష్మికి 1లక్ష 31వేలు, రాప్తాడు మండలం ఎం చెర్లోపల్లి గ్రామానికి చెందిన మాదినేని ఇందిరమ్మకు 35వేల 6వందలు, బొమ్మేపర్తి గ్రామానికి చెందిన హరిజన లింగమ్మకు 75వేల 8వందలు, రామినేపల్లి గ్రామానికి చెందిన గొర్ల భూలక్ష్మికి 1లక్ష 30వేలు, ఎం బండమీదపల్లి గ్రామానికి చెందిన జి వెంకటేష్‌కు 35వేల 5వందలు, వెంకటాపురం గ్రామానికి చెందిన పూల కిషోర్‌కి 82వేలు, రామకృష్ణకు 84వేల 5వందలు మొత్తం 16మంది లబ్దిదారులకు 10లక్షల 72వేల 5 వందలు రూపాయల విలువైన చెక్కులను ఆయా మండలాల ముఖ్యనాయకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.




# పాఠశాలల పనులు పూర్తి చేయండి

## మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి

కడప, (చైతన్యరథం): గతంలో ప్రజా దర్బార్‌లో మోచంపేట ఉర్దూ స్కూల్‌లో క్లాస్‌రూమ్ వసతులు సరిగా లేవని, ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు అవసరమని పాఠశాల హెడ్‌మాస్టర్ వివరించిన నేపథ్యంలో, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి స్వయంగా పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఆ తరువాత పీ4 కింద రాష్ట్ర మైనారిటీ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ జిలానీ సహకారంతో అవసరమైన పనులను పూర్తి చేయించారు. ఈ సహకారం పట్ల కృతజ్ఞతగా, పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ మాధవి డాక్టర్ జిలానీని సన్మానించారు. అగాడి గ్రామంలోని ఎర్రబడి ఎంపీపీ స్కూల్‌లో పీ4 కింద సుభాష్ ఆధ్వర్యంలో గ్రౌండ్‌లో గ్రావెల్ పనులు, సంఘ నజీరుద్దీన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాధవి మిగిలిన అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి, అవి త్వరగా పూర్తయ్యేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, పాఠశాల సిబ్బంది పాల్గొని, మాధవి చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

## మూడేళ్ల తరువాత

# నిండిన గాజులదిన్నె జలాశయం

కర్నూలు, (చైతన్యరథం): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కర్నూలు జిల్లాలోని ప్రధాన జలాశయమైన గాజుల దిన్నె ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతోంది. మూడేళ్ల తర్వాత ఈ ప్రాజెక్టు నిండింది. ఇన్ పెరగడంతో మూడు గేట్లు ఎత్తి 10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నిండుకుండలా ఉన్న జలాశయాన్ని చూసి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



# గుడిబండ మండల వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, (చైతన్యరథం): పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రాయపురం గ్రామానికి చెందిన చాకలి నాగరాజు, భారతి వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాయపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మణిపూర్‌ను అభివృద్ధి పథంలోకి తెస్తాం

- ప్రధాని నరేంద్ర మోదీ భరోసా
- ఘర్షణల తర్వాత తొలిసారి పర్యటన



ఇంఫాల్: భారతదేశ ప్రగతికి మణిపూర్ కీలక స్తంభమని, ధైర్యవంతులు, దృఢసంకల్పానికి ప్రతీక ఈనేల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి కొండలు వెలకట్టలేని ప్రకృతి వరప్రసాదమని, ప్రజల కఠోర పరిశ్రమకు సంకేతాలని కొనియాడారు. మణిపూర్ ప్రజల స్ఫూర్తికి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. మణిపూర్‌లో నూతన ఉషోదయం ప్రారంభం కానుందని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని, వారికి కేంద్రం బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. మణిపూర్‌లో శనివారం నాడు పర్యటిస్తున్న ప్రధాని జాతుల ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. 2023లో ఘర్షణల తర్వాత రెండేళ్లకు ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. శాంతిభద్రతల పునరుద్ధరణకు కేంద్రం కట్టుబడి ఉందని బాధిత కుటుంబాలకు ప్రధాని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## బైరబీ-సైరాంగ్ రైల్వేలైన్ జాతికి అంకితం

ఐజ్వాల్: మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఐజ్వాల్‌ను భారత రైల్వే నెట్‌వర్క్‌తో మొదటిసారిగా కలుపుతూ చేపట్టిన బైరబీ-సైరాంగ్ కొత్త రైల్వే లైన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 8,070 కోట్ల వ్యయం అయింది. సవాళ్లతో కూడి కొండ ప్రాంతాల మీదుగా ఈ రైల్వే లైన్‌ను నిర్మించారు. ఈ రైల్వే లైన్ కింద 45 టన్నెల్స్, 55 ప్రధాన వంతెనలు, 88 చిన్న వంతెనలను కూడా నిర్మించారు. దీంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని కీలక ప్రసంగం చేశారు. దేశాభివృద్ధిలో మిజోరాం భాగస్వామ్యం కీలకమని ప్రధాని పేర్కొన్నారు. కొండ ప్రాంతాల్లో రైల్వేలైన్ కష్టతరమైనా నిర్మించామన్నారు. సవాళ్లతో కూడిన నిర్మాణాలు అద్భుతం అని పేర్కొన్నారు. ఈ రైల్వేలైన్ భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం అవుతుందని తెలిపారు. రైల్వేలైన్‌తో పర్యాటకం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోర్టు కనెక్టివిటీ ముఖ్యమని పేర్కొన్నారు. మిజోరాం అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని వివరించారు. దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలి ఈ సందర్భంగా మోదీ పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతకు పట్టం..సుశీల కర్కి నియామకం



చురాచంద్‌పూర్: నేపాల్ తొలి మహిళా ప్రధాన మంత్రిగా నియమితులైన సుశీల కర్కికు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆమె నియామకం మహిళా సాధికారతకు ఒక ఉజ్వల ఉదాహరణ అని అన్నారు. నేపాల్ భారత్‌కు సన్నిహిత దేశమని, 140 కోట్ల భారత ప్రజానీకం తరపున ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మాట్లాడుతూ ప్రధాని అన్నారు. 'దేశ అత్యున్నత పదవిని కర్కి చేపట్టడం మహిళా సాధికారతకు బలమైన ఉదాహరణ. నేపాల్‌లో శాంతి, సుస్థిరత, అభ్యుదయానికి ఆమె పాటుపడతారని బలంగా నమ్ముతున్నా అని అన్నారు. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో కర్కి నేపాల్ తాత్కాలిక ప్రధానిగా శుక్రవారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. అవినీతి నిరోధక కార్యకర్తగా, నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా సుశీల కర్కి పేరు తెచ్చుకున్నారు. నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శనివారం ఉదయం ఆమెను అభినందించారు. పొరుగు దేశాలతో శాంతి, ప్రగతి, ప్రజల అభ్యున్నతికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

### ఎయిర్ బెలూన్‌లో మంటలు..
## సీఎంకు తృటిలో తప్పిన ప్రమాదం

భోపాల్: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్‌కు శనివారం నాడు తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ఎక్కేందుకు సిద్ధమవుతున్న హాట్ ఎయిర్ బెలూన్‌కు మంటలు అంటుకున్నాయి. దీంతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది మంటలను అదుపు చేయడంతో సీఎంకు ప్రమాదం తప్పింది. మంద్‌సౌర్‌లోని గాంధీ నగర్ ఫారెస్ట్ రిట్రీట్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎయిర్ బెలూన్ ఎక్కడానికి సిద్ధమవుతుండగా బెలూన్ దిగువ భాగంలో మంటలు అంటుకున్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. భద్రతా సిబ్బంది మంటలను అదుపు చేసి, ముఖ్యమంత్రి ట్రాలీని పట్టుకోవడంతో ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారు. దీంతో వెంటనే ఆయనను అక్కడి నుంచి భద్రతా సిబ్బంది తరలించారు.

**ప్రమాదం కాదన్న అధికారులు**

కాగా, ఈ ఘటనపై మంద్‌సౌర్ జిల్లా కలెక్టర్ అదితి గార్గ్ వివరణ ఇచ్చారు. మంటలు వచ్చినట్టు వచ్చిన కథనాలు పూర్తిగా తప్పని అన్నారు. బెలూన్‌ను పరిశీలించేందుకే సీఎం వచ్చారని, సీఎం బెలూన్ ఎక్కలేదని చెప్పారు. మంటలు రావడంపై మాట్లాడుతూ, బెలూన్‌ను లిఫ్ట్ చేసేందుకు అందులోని గాలిని హీట్ చేయడం అనేది స్టాండర్డ్ ప్రాసెస్ అని చెప్పారు. ఏడేళ్ల అనుభవం ఉన్న బెలూన్ పైలెట్ మహమ్మద్ ఇర్ఫాన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బెలూన్ కోసం ఎల్పీజీ, ఫైర్ ప్రూఫ్ కెవ్లార్ మెటీరియల్ వాడతామని, పూర్తి భద్రతా ప్రమాణాలకు లోబడి ఈ ప్రక్రియ ఉంటుందని చెప్పారు.

## రాజుల తరహాలో ప్రజాస్వామ్య యుద్ధం

**తమిళగ వెట్రి కళగం చీఫ్ విజయ్**

తిరుచిరాపల్లి: ఒకప్పుడు రాజులు యుద్ధానికి వెళ్లే ముందు ఆలయాల్లో ప్రార్థనలు చేసేవారని, ఆ విధంగానే తాను సైతం 2026 ప్రజాస్వామిక యుద్ధానికి సన్నాహకంగా ప్రజలను కలిసేందుకు వచ్చానని తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం చీఫ్ విజయ్ అన్నారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి నుంచి శనివారం నాడు రాష్ట్రవ్యాప్త పర్యటనను ఆయన ప్రారంభించారు. కేంద్రంలోని బీజేపీ, తమిళనాడులోని అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో ఆ పార్టీలు విఫలమయ్యాయని, రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా మోసగించాయని అన్నారు. ప్రజలను బాధించే బీజేపీని కానీ, మోసగించే డీఎంకేను కానీ విడిచిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు.

## మాతా వైష్ణోదేవి యాత్ర తిరిగి సస్పెండ్

శ్రీనగర్: ఈనెల 14 నుంచి ప్రారంభం కావాల్సి ఉన్న మాతా వైష్ణోదేవి యాత్రను భారీ వర్షాల కారణంగా సస్పెండ్ చేస్తున్నట్టు టెంపుల్ బోర్డు శనివారంనాడు ప్రకటించింది.

# సొంతింటి కల సాకారానికి ప్రత్యేక ఫండ్

**కేంద్రానికి సూచించిన సుప్రీంకోర్టు**



పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్ని పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్ వర్క్ రూపొందించి, దాన్ని అమ లు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**మౌన ప్రేక్షకుడిగా ఉండొద్దు..**

రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# బెయిల్ పిటిషన్లపై రెండు నెలల్లో నిర్ణయం


- హైకోర్టులకు సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ: రెగ్యులర్, ముందస్తు బెయిల్ పిటిషన్లపై రెండు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు శుక్రవారం అన్ని హైకోర్టులకు సూచించింది. బెయిల్ పిటిషన్లను దీర్ఘకాలం పాటు పెండింగ్‌లో పెట్టడం న్యాయాన్ని నిరాకరించడం కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. దీనిపై అన్ని జిల్లా కోర్టులకు సూచనలు ఇవ్వాలని హైకోర్టులను ఆదేశించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన పిటిషన్లను సంవత్సరాల తరబడి 'అనిశ్చితి మేఘాల్లో' ఉంచడం సరికాదని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం అభిప్రాయపడింది. కేసులోని మెరిట్ ఆధారంగా త్వరగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. అందువల్ల పిటిషన్ దాఖలైన 2 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై దర్యాప్తు సంస్థలు కూడా త్వరగా విచారణలను ముగించాల్సి ఉంటుందని తెలిపింది. బెయిల్ పిటిషన్లు పేరుకుపోకుండా హైకోర్టులు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సూచించింది. ఫోర్జరీ, మోసం కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించిన బాంబే హైకోర్టు ఆదేశాలను కొట్టివేస్తూ ఈ వ్యాఖ్య చేసింది. బెయిల్ పిటిషన్‌ను దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టడాన్ని గుర్తించి సూచనలు ఇచ్చింది.

# మోదీ, హీరాబెన్‌పై ఏఐ వీడియో వివాదం

**మరోసారి చిక్కుల్లో కాంగ్రెస్..**
**ఎఫ్ఐఆర్ నమోదు**

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లి దివంగత హీరాబెన్ మోదీను పరిహసిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన కాంగ్రెస్ బిహార్ విభాగం చిక్కుల్లో పడింది. దీనిపై ఢిల్లీ పోలీసులు కాంగ్రెస్ పార్టీపై శనివారం నాడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బీజేపీ ఢిల్లీ ఎలక్షన్ సెల్ కన్వీనర్ సంకేత్ గుప్తా ఇచ్చిన ఫిర్యాదుతో నార్త్ ఎవెన్యూ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. అసెంబ్లీ ఎన్నిక లకు సిద్ధమవుతున్న బిహార్‌లోని దర్భంగాలో గత నెలలో కాంగ్రెస్ నిర్వహించిన సభలోనూ ప్రధానమంత్రి మోదీ తల్లిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని సంకేత్ గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 318(2), 336(3)(4), 352, 356(2), 61(2) కింద కాంగ్రెస్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. 'సాహబ్ కలలోకి అమ్మ వచ్చింది' అనే శీర్షికతో బీహార్ కాంగ్రెస్ 36 సెకన్ల వీడియోను విడుదల చేసింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల మనోభావాలను గాయపరచేందుకు ఉద్దేశించిన వీడియోగా దీనిపై బీజేపీ మండిపడింది. కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.



# ట్రంప్ ప్రతిపాదనకు జీ7 సై!

## భారత్, చైనాలపై అదనపు సుంకాలకు అవకాశం




ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని భావిస్తోన్న అమెరికా.. రష్యా చమురు కొనుగోలుదారులైన భారత్, చైనాలను మరింతగా టార్గెట్ చేస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనాలపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేయడం తెలిసిందే. ఇందుకు జీ7 సభ్య దేశాలు సానుకూలంగా స్పందించినట్లు తాజా సమాచారం. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుకున్నారు. ఈక్రమంలో వారి మధ్య సుంకాల విధింపుపై చర్చ జరిగింది. ఈ చర్చకు సంబంధించిన విషయాలను అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. "ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి నిజంగా కట్టుబడి ఉంటే.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకురావాలని యూఎస్ వాణిజ్య మంత్రి స్కాట్ బెసెంట్ పిలుపునిచ్చారు. ఇందుకోసం మాస్కోనుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై సుంకాలు విధించాలంటూ అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనలను ఉద్ఘాటించారు. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. ఈ క్లిష్ట సమయంలో అమెరికాతో కలిసి ఈ దేశాలు కూడా నిర్ణయాత్మక చర్యలు చేపడుతాయని ఆశిస్తున్నాం" అని జామిసన్ గ్రీర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలూ సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాలముందు పెట్టడంగమనార్హం.

### భారత్‌పై అదనపు సంకాలు అంత తేలిక కాదు: ట్రంప్

రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై 50శాతం సుంకం విధించడం అంత తేలికైన విషయం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం స్పష్టం చేశారు. రష్యాపై చర్య తీసుకునేందుకు భారత్‌తో విభేదానికి తాము సిద్ధమయ్యామని అన్నారు. "భారత్ రష్యాకు అతి పెద్ద చమురు వినియోగదారు. ఆ దేశంనుంచి చమురు కొంటున్నారన్న కారణంతోనే నేను భారత్‌పై 50 శాతం సుంకం విధించాను. అది చాలా పెద్ద చర్య. దీంతో భారత్‌తో విభేదాలు వచ్చాయి. అయినా నేనా చర్య తీసుకున్నాను. ఇలాంటి ఎన్నో పనులు చేశాను" అని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్–పాక్ ఘర్షణ సహా ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఏడు యుద్ధాలను తాను నివారించినట్టు ట్రంప్ పునరుద్ఘాటించారు.

# కాంగోలో ఘోరం!

**- రెండు పడవ ప్రమాదాల్లో 193మంది మృత్యువాత**

**- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటున్న పౌరసంఘాలు**

డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో జరిగిన రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు 193మందిని బలి తీసుకున్నాయి. మరికొందరు గల్లంతయ్యారని ఆ దేశ మీడియా సహా అధికారులు పేర్కొన్నారు. ఈక్వెటార్ ప్రావిన్సుకు 150 కిలోమీటర్ల దూరంలో బుధ, గురువారాల్లో ఈ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం లుకోలెలా భూభాగంనుంచి దాదాపు 500మందితో ఓ పడవ బయలుదేరింది. మార్గమధ్యలో ఉండగా అందులో మంటలు చెలరేగాయి. దీంతో ఆ పడవ బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 107మంది చనిపోయినట్టు కాంగో ప్రభుత్వం ప్రకటించింది. 209మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. మలాంగే గ్రామానికి చెందిన పడవ సాయంతో ప్రయాణికులను ఒడ్డుకు చేర్చినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం 146మంది గల్లంతయ్యారని ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. అంతకుముందు రోజు బసానుసు ప్రాంతంలో ఓ పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 86మంది మృతి చెందారు. అందులో ఎక్కువమంది విద్యార్థులేనని తెలిసింది. మరికొందరు గల్లంతు కాగా.. కచ్చితమైన సంఖ్య వెల్లడి కాలేదు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. లోడింగ్, నావిగేషన్ వ్యవస్థలో లోపం కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని పౌర సంఘాలు ఆరోపించాయి. విస్తారమైన వర్షారణ్య ప్రాంతాలతో కూడిన కాంగోలో నదీ రవాణా ఒక జీవనాడి. ఇక్కడి గ్రామాలమధ్య పాత చెక్క పడవల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు రవాణాకంటే జలరవాణా చౌక కావడంతో పడవలు కొన్నిసార్లు కిక్కిరిసిపోతుంటాయి.



## పొరుగుదేశాల పురోగతికి

# భారత్ కట్టుబడి ఉంది

## -నేపాల్ తాత్కాలిక సారథికి మోదీ విషెస్



హింసాత్మక అల్లర్ల అనంతరం నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని మోదీ ఆమెకు అభినందనలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సుశీలా కార్కీకి నా శుభాకాంక్షలు. పొరుగుదేశంలోని ప్రజల శాంతి, పురోగతికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది' అని ఆయన రాసుకొచ్చారు.

### గిన్నెలు ఉన్నచోట చప్పుడు సహజమే..

ఉత్తరప్రదేశ్‌లోని బనారస్ హిందూ వర్శిటీలో చదువుకున్న కార్కీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో తనకున్న సంబంధాల గురించి మాట్లాడారు. మోదీగురించి మాట్లాడుతూ.. 'ఆయనకు ముందుగా నమస్కారం అని చెబుతాను. ఆయన పై నాకు చాలా మంచి అభిప్రాయం ఉంది. ఇరువురి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి'అని కార్కీ పేర్కొన్నారు. భారత్– నేపాల్ మధ్య సంబంధాలకు ఒక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. భారత్ అన్ని సమయాల్లో నేపాల్‌కు అండగా ఉందన్నారు. అయితే, వంటగదిలో గిన్నెలున్నచోట చప్పుడు సహజమేనని, ఇప్పుడు అదే జరుగుతోందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమేనన్న ఆమె.. ఇరుదేశాల ప్రజల మధ్య ప్రేమపూర్వక సంబంధాలు ఉన్నాయన్నారు. తమ బంధువులు, పరిచయస్థులు ఎంతోమంది ఆదేశంలో ఉన్నారని కార్కీ వెల్లడించారు. ఈసందర్భంగా బెనారస్ యూనివర్సిటీలో చదువుకున్న రోజులను ఆమె గుర్తు చేసుకున్నారు.

### ఆన్‌లైన్‌లో ఎంపిక..

జెన్–జడ్ నిరసనలతో అల్లకల్లోలమైన నేపాల్లో క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. శనివారం అధికారులు కర్ఫ్యూ ఆంక్షలను ఎత్తివేశారు. ఈ హిమాలయ దేశానికి శుక్రవారం తాత్కాలిక ప్రధానిగా సుశీలా కార్కీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే ఆమె ఎంపిక అంతా ఆన్‌లైన్‌లో జరగడం విశేషం. డిస్కార్డ్ యాప్‌ను వినియోగించుకొని ఆ దేశ యువత ఆమెను ఎంచుకున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. 2015లో జాసన్ సిట్రాన్, స్టానిస్లావ్ విష్నేవ్స్కీ ఈ డిస్కార్డ్ యాప్‌ను ఆవిష్కరించారు. తొలుత దీనిని గేమర్స్ కోసం రూపొందించారు. తర్వాత గేమ్స్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చాటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. దాంతో 2016 నాటికి ఆ యాప్ 25మిలియన్లకు పైగా ఫాలోవర్లను సొంతం చేసుకుంది. ఇక కరోనా సమయంలో అది మరింత ఆదరణను దక్కించుకొంది. ముఖ్యంగా జెన్–జడ్ యూజర్లను ఇది ఆకట్టుకుంది. గేమింగ్‌పైనే కాకుండా యూజర్ల ఆసక్తికి అనుగుణంగా మరిన్ని డిస్కార్డ్‌సర్వర్లు ఏర్పాటయ్యాయి. ఇప్పుడది కమ్యూనికేషన్‌కు వేదికగా మారిపోయింది. సర్వర్లు, ఛానళ్ల ద్వారా వినియోగదారులు చర్చల్లో పాల్గొంటున్నారు. తమ నిరసనల కోసం జెన్–జడ్ యువత ఈ యాప్‌పైనే ఆధార పడింది. యూత్ అగైనెస్ట్ కరప్షన్ డిస్కార్డ్ సర్వర్‌ను ఉపయోగించి సుశీలా కార్కీని ఎంచుకున్నారు. ఈ సర్వర్‌లో 13 లక్షల మంది సభ్యులున్నారని తెలుస్తోంది. నేపాల్ తదుపరి నాయకుడిని ఎంచుకోవడానికి ఈ సర్వర్‌లో పలు పోల్స్ నిర్వహించారు.




# చరమాంకంలో 'సప్తపది'!

**సోషల్ మీడియాలో అభిమానుల ప్రేమపూర్వక వీడ్కోలు**

దక్షిణ కాలిఫోర్నియాలోని అక్వేరియంలో గల 'ఘోస్ట్' అక్టోపస్ ఇది. కెనడాలోని బ్రిటిష్ కొలంబియా సముద్ర జలాల నుంచి 2024 మేలో దీన్ని తీసుకొచ్చారు. అప్పట్లో కేవలం 1.4 కిలోల బరువున్న ఈ పసిఫిక్ ఆక్టోపస్ ప్రస్తుత బరువు 22.7 కిలోలు. ఈ సముద్ర జీవుల జీవితకాలం రెండునుంచి నాలుగేళ్లలోపు ఉంటుంది. ప్రస్తుతం జీవిత చరమాంక దశలో ఉన్న ఈ ఆక్టోపస్ ఇటీవలే గుడ్లు పెట్టింది. ఈ సమయంలో ఇది ఆహారం కూడా తీసుకోకుండా గుడ్ల సంరక్షణలో ఉంటుంది. లాంగ్ బీచ్‌లోని అక్వేరియంలో ఈ సముద్ర జీవిని గతంలో సందర్శించిన పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రేమపూర్వక వీడ్కోలు పలుకుతున్నారు.


# సూర్యుడి బాహ్యాపొరలకు చిల్లు!




భగభగ మండే సూర్యుడి బాహ్య పొరల్లో 5 లక్షల కి.మీ. విస్తీర్ణంతో భారీ రంధ్రం ఏర్పడిందట. నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ ఈనెల 11న ఈ అరుదైన దృశ్యాన్ని ప్రజలముందుకు తెచ్చింది. ఈ భారీ రంధ్రంనుంచి వెలువడుతున్న సౌర గాలులు ఈనెల 14న భూమిని తాకే అవకాశం ఉందని, దీనివల్ల స్వల్పస్థాయి నుంచి ఓ మోస్తరు భూఅయస్కాంత తుపానులు ఏర్పడవచ్చని కూడా నాసా అంచనా వేస్తోంది. ఈ క్రమంలో అంతరిక్ష వాతావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందట. ఉపగ్రహాల కార్యకలాపాలు, సాంకేతిక వ్యవస్థలకు అంతరాయం కలగొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. భూమి, సూర్యుడికి మధ్య ఏర్పడే అయస్కాంత క్షేత్రాల అనుసంధానతపై అధ్యయనాలు జరిపేందుకు ఇదో అవకాశంగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# మళ్లీ కంపించిన కామ్చాట్కా

**రిక్టర్ స్కేల్‌పై 7.4 తీవ్రత నమోదు**



రష్యా మరోసారి కంపించింది. కామ్చాట్కా తీరంలో రిక్టర్ స్కేల్‌పై 7.4గా తీవ్రత నమోదైంది. ఈ విషయాన్ని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. 39.5 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు పేర్కొంది. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియో సైన్సెస్ మాత్రం 7.1 తీవ్రత ఉన్నట్టు పేర్కొంది. భూకంపం కారణంగా సునామీ వచ్చే అవకాశం లేదని పసిఫిక్ సునామీ హెచ్చరిక వ్యవస్థ ప్రకటన విడుదల చేసింది. జపాన్‌లో కూడా ఎలాంటి సునామీ హెచ్చరిక జారీ కాలేదు. ఇటీవలే కామ్చాట్కా తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. అప్పట్లో సునామీ ప్రభావం స్వల్పంగా కనిపించింది.

## గురి తప్పని ఇషా సింగ్

### షూటింగ్ ప్రపంచ కప్‌లో స్వర్ణం



అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) -2025 ప్రపంచకప్‌లో భారత షూటర్ ఇషా సింగ్ సత్తా చాటింది. మహిళల పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. దీంతో ఈ మెగా ఈవెంట్‌లో భారత్‌కు తొలి మెడల్ దక్కింది. చైనాలోని నింగ్బోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ టోర్నీలో తొలి నాలుగు రోజుల్లో భారత్ కనీసం ఒక్క కాంస్య పతకం కూడా నెగ్గలేకపోయింది.

షూటింగ్ ఈవెంట్లో ఇన్ని రోజులైనా కూడా భారత్ బోణీ కొట్టలేకపోవడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి. పురుషులు, మహిళల ఈవెంట్లలో శుక్రవారం వరకు వరుస వైఫల్యాల పరంపర కొనసాగింది.

శుక్రవారం జరిగిన మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్లో మెహులీ ఘోష్, మానిని కౌశిక్ అత్యంత పేలవ ప్రదర్శనతో నిరాశపరిచారు. 2023లో బాకులో జరిగిన ప్రపంచ చాంపియన్ షిప్ లో కాంస్యం నెగ్గిన మెహులీ క్వాలిఫయింగ్ 583 పాయింట్లతో 23వ స్థానంలో నిలిచింది. ఇక మానిని 580 పాయింట్లతో 45వ స్థానానికి పరిమితమయింది. తెలంగాణకు చెందిన మరో షూటర్ రాపోలు సురభి భరద్వాజ్ 578 పాయింట్లతో ఏకంగా 52వ స్థానంలో నిలిచింది. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్ భవేశ్ షెకావత్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. క్వాలిఫికేషన్ రౌండ్లో అతను నాలుగో స్థానంలో నిలువడం ద్వారా ఫైనల్ చేరే అవకాశాల్ని సజీవంగా ఉంచుకున్నాడు.

ఈ క్రమంలో భారత్ ఆశలన్నీ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో పోటీపడే రిథమ్ సాంగ్వాన్, ఇషా సింగ్, సురభి రావులపై నిలవగా.. 20 ఏళ్ల ఇషా శనివారం పసిడి పతకం గెలిచింది. నింగ్బో స్పోర్ట్స్ సెంటర్లో జరిగిన పోటీ ఫైనల్లో యావో కియాంగ్జున్ (చైనా)ను 0.1 పాయింట్ తేడాతో ఓడించి స్వర్ణం కైవసం చేసుకుంది. ఇక ఒలింపిక్ చాంపియన్ ఓ యెజిన్ (సౌత్ కొరియా) కాంస్యం దక్కించుకుంది.

కాగా ప్రపంచకప్ ఈవెంట్లో ఇషాకు ఇదే తొలి స్వర్ణం కావడం విశేషం. ఇక ఈ తెలంగాణ షూటర్ గెలుపుతో..ఈ ఈవెంట్లో బోణీ కొట్టిన భారత్ పతకాల పట్టికలో ఎట్టకేలకు చోటు సంపాదించింది. ప్రస్తుతానికి ఐదో స్థానంలో నిలిచింది.ఈ జాబితాలో ఆతిథ్య దేశం చైనా రెండుస్వర్ణాలు, నాలుగు రజతాలు, ఒక కాంస్యంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## ఆసియా కప్‌లో.. దాయాదుల సమరం నేడే



ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న దాయాదుల పోరుకు సమయం వచ్చేసింది. ఆసియా కప్‌లో భారత్-పాకిస్థాన్ పోరుకు అంతా సిద్ధమయింది.ఆదివారం దుబాయ్ వేదికగా భారత్-పాక్ పోరులో ఎవరిది పైచేయి అవుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇరు జట్లూ ఇప్పటికే తొలి మ్యాచులు ఆడేశాయి. పసికూనలపై ఘన విజయాలను నమోదు చేశాయి. ఇప్పటివరకూ జరిగిననాలుగు మ్యాచులు రసవత్తరంగా లేవనే చెప్పాలి. పిచ్‌ను చూస్తే స్పిన్‌దే కీలకపాత్రగా కనిపిస్తోంది. ఇరుజట్లలోనూ నాణ్యమైన స్పిన్ విభాగం ఉంది.

**కుల్‌దీప్ చెలరేగాలి**

భారత్ స్పిన్ బలాన్ని చూస్తే.. అంతర్జాతీయంగా టీ20 టాప్ స్పిన్నర్ల జాబితాలో వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో ఉన్నాడు. ఐసీసీ ర్యాంకుల్లో భారత్ తరపున మెరుగైన బౌలర్ కూడా అతడే. గత ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక అక్షర్ పటేల్ స్పిన్ ఆల్ రౌండర్‌గా అదరగొట్టేస్తున్నాడు. మరి వీరిద్దరిని నడిపించే 'చైనామన్'బౌలర్ కుల్‌దీప్ యాదవ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆరు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్లో ఆడే అవకాశం రావడంతో దాన్ని రెండు చేతులతో అందిపుచ్చుకున్నాడు. ఆసియా కప్ తొలి మ్యాచ్‌లోనే యూఏఈపై నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. వైవిధ్యమైన అతడి బౌలింగ్ ముందు పసికూన నిలవలేకపోయింది. చాంపియన్స్ ట్రోఫీలో ఫామ్‌ను కొనసాగిస్తూ.. దుబాయ్ పిచ్ తన సొంతమనేలా కుల్‌దీప్ చెలరేగిపోయాడు. చాన్నాళ్లు బెంచ్‌కే పరిమితమైనా తనలోని సత్తా తగ్గలేదని నిరూపించాడు.వికెట్లు లక్ష్యంగా సాగే అతడి బౌలింగ్‌ను తట్టుకోవడం పాక్ యువ బ్యాటింగ్ విభాగానికి కష్టమే. మరోసారి తన 'స్పిన్' ఎటాక్‌తో పాక్‌పై విరుచుకుపడతాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

పాకిస్థాన్ విషయానికి వస్తే ఇటీవలే అఫ్గాన్‌పై హ్యాట్రిక్ వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన మహ్మద్ నవాజ్ అత్యంత ప్రమాదకారి. అతడికి తోడుగా అబ్రార్ అహ్మద్ కూడా కీలకమే. ఇక సుఫియాన్ ముకీమ్, సయామ్ ఆయుబ్ కూడా పార్ట్‌టైమ్ స్పిన్ బౌలింగ్‌తో వికెట్లు తీసే సామర్థ్యం ఉన్నవారే. భారత బ్యాటర్లు వీరిని ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరం. సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లు లేకుండా తొలిసారి ఈ టోర్నీలో టీమ్ ఇండియా ఆడుతోంది. స్పిన్‌ను తట్టుకుని క్రీజ్‌లో నిలదొక్కుకుంటే దుబాయ్ లో పరుగులు చేయడం పెద్ద కష్టమేం కాదు.

**కీలక ఆటగాళ్లు..**

భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లో ఎవరు బాగా ఆడితే ఆ బ్యాటర్ లేదా బౌలర్ హైలైట్ అయిపోవడం ఖాయం. ఇప్పుడు కూడా ఇరుజట్లలోనూ ప్రధాన ప్లేయర్లు తమసత్తా చాటేందుకు ఆత్రుతగాఉన్నారు.. భారత పేస్ గుర్రం జస్‌ప్రీత్ బుమ్రాను పాక్ బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. టీమ్ ఇండియాపై చెలరేగిపోయే పాక్ స్పీడ్‌స్టర్ షహీన్ అఫ్రిదిపై మన బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శిస్తే తిరుగుండదు. బ్యాటింగ్‌లో అభిషేక్- గిల్ జోడీ.. బౌలింగ్లో కుల్‌దీప్- వరుణ్ చక్రవర్తి జోడీ ప్రధాన ఆకర్షణ అనడంలో సందేహం లేదు.

**భారత్ ఫీల్డింగ్ సన్నద్ధత**

ఇప్పటికే బ్రాంకో టెస్టును భారత క్రికెటర్లకు కొత్తగా పరిచయం చేసిన బీసీసీఐ ఇప్పుడు ఫీల్డింగ్లోనూ నూతన టెక్నిక్స్‌తో ముందుకొచ్చింది. ఫీల్డింగ్ కోచ్ దిలీప్ కొత్తగా ఈ ఫీల్డింగ్ డ్రిల్‌ను ఆటగాళ్ల కోసం తీసుకొచ్చాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు డ్రిల్ నిర్వహించినట్లు తెలుస్తోంది.మెరుగైన ఫీల్డింగ్‌తో వీలయినన్ని ఎక్కువ పరుగులు ఆపితే సగం గెలుపు సాధించినట్టేననేది మేనేజ్‌మెంట్ భావన. కీలకమైన పోరులో పొరపాట్లు చేయకుండా ఉండేందుకు ఫీల్డింగ్ డ్రిల్‌ను నిర్వహించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇందులో రింకు సింగ్ టాపర్‌గా నిలిచాడని.. అతడికి ఫీల్డింగ్ కోచ్ దిలీప్ మెడల్‌ను అందించడం విశేషం.

ఫీల్డింగ్ డ్రిల్లో ప్రతి ప్లేయర్ వేగంగా కదలాలి. వారికి కేటాయించిన గోల్స్‌ను పూర్తి చేయాలి. రెండు సెట్లలో ఐదేసి క్యాచుల చొప్పున అందుకోవాలి. ఈ డ్రిల్లో హార్దిక్ పాండ్య మాత్రం తొలుత బంతిని మిస్ చేశాడు. కానీ, తర్వాత అద్భుతమైన క్యాచ్ అందుకొన్నాడు. శివమ్ దూబె కూడా ఆకట్టుకున్నాడు. శుభ్మన్ గిల్, రింకు సింగ్ సూపర్ ప్రదర్శన చేశారు. గిల్ చాలా క్లిష్టమైన నాలుగు క్యాచ్లను అందుకొన్నాడు. దీంతో ఫీల్డింగ్ కోచ్ నుంచి ప్రశంసలూ దక్కాయి. తొలి సెట్లో కాస్త ఇబ్బంది పడిన రింకు.. రెండో సెట్లో మాత్రం అదరగొట్టాడు. చివరికి అతడే విజేతగా నిలవడంతో మెడల్‌ను కూడా అందుకొన్నాడు.

## టీ20ల్లో ఇంగ్లాండ్ రికార్డ్ విజయం



ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ పూర్తిస్థాయి సభ్యదేశంపై అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో అత్యధికస్కోరు నమోదుచేసిన జట్టుగా నిలిచింది. అంతే కాకుండా అంతర్జాతీయ టీ 20ల్లో పరుగుల పరంగా భారీ తేడాతో గెలిచిన జట్టుగా కూడా నిలిచింది. స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండో టీ20 సందర్భంగా ఇంగ్లండ్ ఈ ఘనత సాధించింది. ఇటు బ్యాటర్లు..అటు బౌలర్లు రాణించడంతో సౌతాఫ్రికాను ఏకంగా 146పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా.. ఇంగ్లాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఈ క్రమంలో ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. సాల్ట్ 39 బంతుల్లోనే సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మొత్తంగా 60బంతులు ఎదుర్కొన్న సాల్ట్ పదిహేను ఫోర్లు, ఎనిమిది సిక్సర్ల సాయంతో 141పరుగులతో అజేయంగా నిలిచాడు. మరోవైపు..బట్లర్ 30బంతుల్లో ఎనిమిది ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 83పరుగులతో దుమ్మురేపాడు.

**304 పరుగుల భారీ స్కోర్**

ఇక వన్‌డౌన్‌లో వచ్చిన జేకబ్ బెతెల్ 14 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సుల సాయంతో 26 పరుగులు చేయగా..నాలుగో స్థానంలో ఆడిన కెప్టెన్ హ్యారీ బ్రూక్ 21 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్ బాది 41పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ క్రమంలో నిర్ణీత 20ఓవర్లలో ఇంగ్లండ్ రెండు వికెట్ల నష్టానికి 304పరుగులు సాధించింది. అంతర్జాతీయ టీ20లలో ఫుల్ మెంబర్ జట్టు (ఐసీసీ టెస్టు హోదా కలిగిన జట్టు)పై ఇదే అత్యధిక స్కోరు. ఇంతకు ముందు గాంబియా మీద జింబాబ్వే 344 పరుగులు చేసింది. కానీ గాంబియా అసోసియేట్ జట్టు మాత్రమే. ఇక్కడ ఇంగ్లాండ్ మాత్రం.. సౌతాఫ్రికా వంటి ఫుల్ మెంబర్ టీమ్‌పై ఈ ఘనత సాధించడం విశేషం.

ఈ క్రమంలోనే ఫిల్ సాల్ట్.. సూర్యకుమార్ యాదవ్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డు బ్రేక్ చేశాడు. కేవలం 42 అంతర్జాతీయ టీ20 ఇన్నింగ్స్ లోనే నాలుగు శతకాలు పూర్తి చేసుకున్న క్రికెటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. అంతకు ముందు సూర్య 57 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్ అందుకున్నాడు. అంతర్జాతీయ టీ20లలో అత్యంత వేగంగా నాలుగు శతకాలు పూర్తి చేసుకున్న క్రికెటర్లు:

ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్)- 42 ఇన్నింగ్స్

సూర్యకుమార్ యాదవ్(ఇండియా)-57 ఇన్నింగ్స్

రోహిత్ శర్మ (ఇండియా)- 79 ఇన్నింగ్స్

గ్లెన్ మాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా)- 82 ఇన్నింగ్స్‌లో

## బీసీసీఐ చీఫ్ రేస్‌లో హర్భజన్?

మరో రెండు వారాల్లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సర్వసభ్య సమావేశం జరగనుంది. బీసీసీఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయనున్నారు. ఆ పదవిలోకి మరోసారి మాజీ క్రికెటర్‌కే అవకాశం దక్కుతుందనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంతో అధ్యక్ష పదవి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ అత్యున్నత పదవికి పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (పీసీఏ) 45 ఏళ్ల హర్భజన్ ను నామినేట్ చేసినట్లు సమాచారం. అయితే నామినేషన్ల అధికారిక జాబితా ఇక వెల్లడించలేదు. కానీ రాష్ట్ర క్రికెట్ సంఘం మద్దతు ఉన్న అభ్యర్థులు మాత్రమే బీసీసీఐ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయడానికి అర్హులు. రోజర్ బిన్నీ పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడి పోస్ట్ ఖాళీగా ఉంది. బీసీసీఐ అధ్యక్షుడిని నియమించేందుకు ఎలాంటి ఎన్నికలు నిర్వహించకూడదని బోర్డు భావిస్తోంది. రాష్ట్ర బోర్డులు ఏకగ్రీవంగా అధ్యక్షుడికి మద్దతు తెలిపేలా బీసీసీఐ చర్యలు చేపట్టింది. ఈ నెలాఖరులో బీసీసీఐ ప్రెసిడెంట్ తో పాటు ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అధికారి ఏకే జోతి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20, 21 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు సెప్టెంబర్ 23 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.



సెప్టెంబర్ 28న ఓటింగ్‌తో పాటు లెక్కింపు కూడా జరగనుంది. అదే రోజున బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పంజాబ్ క్రికెట్ బోర్డు ప్రతినిధిగా హర్భజన్ సింగ్ పాల్గొనున్నాడు. అతడితో పాటు బెంగాల్ క్రికెట్ అసోయేషిన్ తరపున భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సైతం ఈ భేటీకి హాజరుకానున్నారు. వీరిద్దరితో పాటు పలు రాష్ట్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిథులు పాల్గొనున్నారు. కాగా బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో భజ్జీతో పాటు కిరణ్ మోరే పేరు కూడా వినిపిస్తోంది. ఈసారి బీసీసీఐ చీఫ్ పదవి వెస్ట్ జోన్ నుంచి దక్కే అవకాశముంది. కిరణ్ మోరే సౌరాష్ట్రకు చెందిన క్రికెటర్. ఇటీవలే సచిన్ టెండూల్కర్ పేరు కూడా అధ్యక్ష పదవికి వినిపించినప్పటికీ, ఆ వార్తలను ఆయన టీమ్ ఖండించింది. కానీ భజ్జీ మాత్రం ఈ వార్తలపై ఇంకా స్పందించలేదు.

ఒకవేళ హర్భజన్ సింగ్ కే బీసీసీఐ అధ్యక్ష పదవి లభిస్తే.. ఈ బాధ్యతలు చేపట్టిన మూడో భారత క్రికెటర్‌గా నిలవనున్నాడు. ఇంతకుముందు భారత మాజీ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ బీసీసీఐ బాస్ గా పనిచేశారు.

ఇక భారత్ తరపున 367అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన హర్భజన్,అన్ని ఫార్మాట్లలో కలిపి 700కు పైగా వికెట్లు పడగొట్టాడు. భజ్జీ ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్నాడు. 2022లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తరపున నామినేట్ అయ్యారు.

## ఆసక్తికరంగా బ్యూటీ ట్రైలర్



అంకిత్ కొయ్య, నీలఖి పాత్రా జోడీగా నటించిన సినిమా 'బ్యూటీ. నరేశ్, వాసుకీ ఆనంద్ కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబరు 19న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం చిత్ర ట్రైలర్‌ను కథానాయకుడు నాగచైతన్య విడుదల చేసి.. చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన 'బ్యూటీ'ని దర్శకుడు మారుతీ టీమ్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.



# కరుప్పు.. వేసవికే

తమిళంలో సినిమాల మధ్య పోటీవుంటే ఆ కిక్కు వేరే ఉంటుందని అక్కడి ప్రేక్షకులు భావిస్తారు. ముఖ్యంగా టాప్ హీరోల మధ్య పోటీ ఉంటే వారి సినిమాల కోసం అభిమానుల సందడి మామూలుగా ఉండదు. అయితే, ప్రతి పండుగ సీజన్‌లో మాదిరే, ఈ సంక్రాంతి బరిలోనూ పలువురు హీరోలు తమ సినిమాలతో పోటీకి వస్తున్నారు. అయితే, ఈ పోటీ ఇప్పుడు హీరో సూర్యకు పెద్ద తలనొప్పి తెచ్చినట్టుంది. సూర్య నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'కరుప్పు'. ఎలాగైనా తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కాలని చాలా కష్టపడుతున్నాడు. దీని కోసమే సినిమాను పొంగల్ బరిలో రిలీజ్ చేస్తే తన సినిమాకు మంచి రెస్పాన్స్ దక్కుతుందని భావించాడు. కానీ, మరో స్టార్ హీరో విజయ్ నటిస్తున్న 'జన నాయగన్' జనవరి 9న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది. ఇక తాజాగా మరో హీరో శివకార్తికేయన్ నటిస్తున్న 'పరాశక్తి' కూడా సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజ్ కానున్నట్టు మేకర్స్ ప్రకటించారు. దీంతో సూర్య 'కరుప్పు' సంక్రాంతి రిలీజ్ ఆశలపై నీళ్లు జల్లినట్టయ్యింది. ఇద్దరు హీరోల సినిమాలు రిలీజ్ కానుండటం.. అసలే ఫ్లాపులతో సతమతమవుతున్న తన సినిమాను వారి సినిమాలతో పోటీగా రిలీజ్ చేస్తే ఫలితం ఉండదని సూర్య అండ్ టీమ్ భావిస్తున్నారట. దీంతో వారు సమ్మర్ రిలీజ్‌కే మొగ్గు చూపుతున్నారని కోలీవుడ్ వర్గాల సమాచారం. మరి ఈ విషయంపై సూర్య అండ్ టీమ్ ఏదైనా రెస్పాండ్ అవుతారేమో చూడాలి.

# అంత బాధలోనూ.. అన్నం పెట్టారు





నిరుపేదలకు తనవంతు సాయంతో రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నాడు సోనూసూద్. ప్రస్తుతం పంజాబ్‌ను చుట్టుముట్టిన వరద ప్రభావిత ప్రాంతాల్లో సూద్ పర్యటిస్తూ.. అక్కడి ప్రజలు, రైతుల కష్టాలను తెలుసుకుని తనవంతు సాయానికి హామీ ఇచ్చారు. అంతేకాదు, అన్నంపెట్టే రైతన్నకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వరద ప్రభావం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా, ఆ కుటుంబాలు తనని ఎంతో ఆప్యాయంగా పలకరించాయని, ఆ సమయంలోనూ కొందరు వరద బాధితులు తమకు ఆహారం, టీ అందించారన్నారు. అది తన హృదయాన్ని ఎంతో కదిలించిందన్నారు. వరదలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆదుకోవాలని, అన్నదాత రుణం తీర్చుకుందామని ఈ సందర్భంగా సోనూసూద్ పిలుపునిచ్చారు. "ఈ రోజు ఉదయంనుంచి అనేక వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించాం.

రైతులను పలకరించడానికి ఎక్కడకు వెళ్లినా 'భోజనం చేస్తారా? టీ తాగుతారా? పాలు తీసుకుంటారా' అంటూ అడిగారు. ఈ దేశానికి ఆహారం అందిస్తున్న రైతన్న గురించి ఆలోచించండి. వాళ్ల పంటలు నీట మునిగాయి. కొన్ని రోజులకు వరద నీరు తగ్గొచ్చు. కానీ, వాళ్ల కనీస అవసరాలు పెరిగిపోతున్నాయి.

మనందరం కలిసి కట్టుగా ముందుకు రావాల్సిన సమయం. వాళ్లకు తగిన సాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. మనకు అన్నం పెడుతున్న వాళ్ల రుణం తీర్చుకోవాలి' అని ఇన్‌స్టా వేదికగా పిలుపునిచ్చారు. సోనూసూద్‌తో పాటు, షారుకఖాన్, దిల్జిత్ దొసాంజ్, అమ్మీ విర్క్, సోనమ్ బాజ్వా తదితరులు కూడా వరద బాధితులకు తమవంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. వర్షం కారణంగా సట్లెజ్, రావి, బియాస్ సహా ఇతర నదులకు భారీగా వరద నీరు రావడంతో 55మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాదిమంది ఇక్కడ నిరాశ్రయులయ్యారు.

## పాత్ర చేయలేదు..
# సినిమా చేస్తా



సీనియర్ నటుడు జగపతి బాబు సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో వినూత్నమైన రోల్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. అయితే, ఆయన ఇటీవల హోస్ట్‌గా మారి చేస్తున్న టాక్ షో మంచి రెస్పాన్స్‌తో దూసుకెళ్తోంది. అయితే, ఆయన ఇప్పుడు మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాడు. టాలీవుడ్‌లో లేటెస్ట్ సెన్సేషన్ 'లిటిల్ హార్ట్స్' చిత్రంలో హీరో తండ్రిగా చేసిన రాజీవ్ కనకాల పాత్రను తొలుత జగపతిబాబు చేయాల్సింది. దర్శకుడు సాయి మార్తాండ్ ఆ పాత్రను ముందుగా జగపతి బాబుతో చేయించాలని భావించాడట. కానీ, కొన్ని కారణాల వల్ల ఆ పాత్రను జగపతిబాబు వదులుకున్నాడు. ఇప్పుడు ఈ సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో జగపతి బాబు తాను ఎంత తప్పు చేశానో గుర్తించాడు. అందుకే ఆయన తొలిసారిగా నిర్మాతగా మారబోతున్నాడట. ఇందుకు కారణం దర్శకుడు సాయి మార్తాండ్ లిటిల్ హార్ట్స్‌తో టాలీవుడ్ దృష్టిని ఆకర్షించడమే. ఇప్పుడు ఈ దర్శకుడు జగపతిబాబు ప్రొడక్షన్‌లో ఒక సినిమా చేయబోతున్నాడని తెలుస్తోంది. ఈ విషయాన్ని మార్తాండ్ స్వయంగా వెల్లడించాడు. "నీతో మరో సినిమా చేస్తాను. ఆ సినిమాను నేనే ప్రొడ్యూస్ చేస్తాను" అని సాయి మార్తాండ్‌కు మాటిచ్చారట జగపతిబాబు. దీంతో ఇప్పుడు జగపతిబాబు ప్రొడ్యూస్ చేయబోయే సినిమా ఎలా ఉండబోతుందా అనేది ఆసక్తికరంగా మారింది.

# ఇషాన్ టాలెంటెడే.. గుర్తింపు రాలేదు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్ బౌండ్'. విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. "ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగపడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదు" అని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. "ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైంది" అని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్ బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ మైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న సినిమా ఇటీవల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్‌లో ఉత్తమ చిత్రంతోపాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ మైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.



# మిరాయ్.. వసూళ్ల పరుగు

యంగ్ హీరో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన సినిమా విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 27.20 కోట్లు వసూలు చేసినట్లు తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7 లక్షల డాలర్లు వసూలు చేసినట్లు నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమును ప్రశంసించారు. 'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ.. ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి? అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

